ఆ కళాశాల.. చదువుల ఊయల

ఆదివారం ప్రత్యేకం Sunday special

కక్షలు, కార్పణ్యాలు రగిలిన చోట విద్యా కుసుమాలు విరబూశాయి. నిత్యం పగలు ప్రతీకారాలతో అట్టుడికిన ఆ ప్రాంతంలో అక్షర పరిమళాలు వెదజల్లాయి. వర్గాల పేరుతో.. అర్థంపర్థం లేని పగలతో ఒకరిని ఒకరు తెగ నరుక్కున్న కాలంలోనే కొందరు విద్యకు ఉన్న ప్రాముఖ్యతను గుర్తించారు. ఇందులో భాగంగానే ఆలూరుకు కేటాయించిన కళాశాలను తమ ప్రాంతంలోనే ఏర్పాటు చేయాలని 1971లో అప్పటి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. కాలేజీకి అవసరమైన స్థలాన్ని దాతల ద్వారా సేకరించడంతోపాటు నాటకాల ద్వారా వచ్చిన డబ్బును కార్పస్ ఫండ్‌గా చెల్లించి అనుకున్నది సాధించారు. ఇలా పత్తికొండలో 1971లో జూనియర్ కళాశాల ప్రారంభమైంది. నాటి నుంచి ఈ కళాశాలలో ఎంతో మంది విద్యార్థులు చదువుకున్నారు. వారిలో చాలా మంది ఉన్నత స్థానాలకు చేరుకున్నారు. ఈ కళాశాల స్వర్ణోత్సవాన్ని 2022 డిసెంబరు 10న ఓ అపూర్వ ఘట్టంలా ఆవిష్కరించారు. 50 వసంతాల వేడుకను ప్రతి విద్యార్థి మదిలో గుర్తుండిపోయేలా చేశారు. కళాశాల ప్రారంభం నుంచి చదువుకున్న 50 బ్యాచ్‌ల పూర్వ విద్యార్థులను ఒకే వేదికపైకి తీసుకురావడంతోపాటు అప్పటి నుంచి చదువు చెప్పిన గురువులను ఘనంగా సత్కరించారు. ఇందుకు గుర్తుగా స్వర్ణోత్సవ సంబరాల స్థూపాన్ని కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. ఈ నెల 7న ఈ స్థూపాన్ని ప్రారంభించాలని ముహూర్తం నిర్ణయించారు. ఈ సందర్భంగా ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం..

పత్తికొండ, జనవరి 6:



కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన స్వర్ణోత్సవ స్థూపం

కళాశాల ప్రస్థానం ఇలా..

ఉమ్మడి కర్నూలు జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతాల్లో పత్తికొండది ప్రథమ స్థానం. 1970 ప్రాంతంలో ఇక్కడ హైస్కూల్(ఎస్ఎస్ఎల్‌సీ) వరకే ఉండేది. అది కూడా అద్దె భవనంలో కొనసాగేది. ఆ తర్వాత పీయూసీ చదవాలంటే కర్నూలు, అనంతపురం వంటి పట్టణాలకు వెళ్లాల్సి వచ్చేది. దీంతో చాలా మంది హైస్కూల్‌తోనే చదువు ఆపేసేవారు. ఈ క్రమంలోనే హైస్కూల్‌కు సొంత భవనం కావాలని కొందరు పెద్దలు కమిటీగా ఏర్పడి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. అధికారులు స్పందించి స్థలం చూపితే భవనాలు నిర్మిస్తామని చెప్పారు. దీంతో కొందరు దాతల సహకారంతో కమిటీ పెద్దలు పట్టణ శివారులో ఏడు ఎకరాల స్థలాన్ని సేకరించారు. ఇందులోనే ప్రభుత్వం పక్కా భవనాలు కట్టించింది. 1971 సంవత్సరంలో ఎస్ఎస్ఎల్‌సీ స్థానంలో ప్రస్తుతం ఉన్న హైస్కూల్ (పదో తరగతి)లోనే ఇంటర్మీడియట్ విద్యను ప్రవేశ పెట్టింది. వాస్తవానికి ఈ ఇంటర్మీడియట్ కళాశాలను పక్కనే ఉన్న ఆలూరులో ఏర్పాటు చేయాలని అప్పటి ప్రభుత్వం భావించింది. అయితే పత్తికొండ ప్రాంతంలో చాలా మంది ఉన్నత విద్యకు దూరమవుతున్నారని, ఇక్కడే కొత్త కళాశాల కేటాయించాలని ఒత్తిడి తేవడంతో ప్రభుత్వం దిగి వచ్చింది. అందుకు స్థలం చూపాలని, అలాగే రూ.25 వేలు కార్పస్ ఫండ్ కింద ప్రభుత్వానికి చెల్లించాలని అధికారులు షరతులు విధించారు. దీంతో హైస్కూల్‌లోనే కళాశాల ఏర్పాటుకు స్థలాన్ని కమిటీ పెద్దలు చూపారు. కార్పస్ ఫండ్ కోసం కళాకారుల ప్రదర్శనలు ఏర్పాటు చేసి నిధులను సమీకరించారు. ఆ మొత్తాన్ని ప్రభుత్వానికి చెల్లించడంతో పత్తికొండకు కళాశాల మంజూరైంది. 1971లో షెడ్‌లలో ప్రారంభమైంది. ఆ తర్వాత పక్కా భవనాలు ఏర్పాటు చేసుకొని 50 వసంతాలు పూర్తి చేసుకొని వేలాది మంది విద్యార్థులను ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దింది.

చదువు ప్రాముఖ్యతను గుర్తించి..

1987-89 బ్యాచ్ విద్యార్థులు చదువుకు ఉన్న ప్రాముఖ్యతను గుర్తించారు. తాము చదువుకున్న కళాశాల అభివృద్ధికి సహకారం అందించాలని భావించారు. కళాశాల విద్యార్థులకు కంప్యూటర్లు అందించారు. ఆ తర్వాత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు కళా భవన్ నిర్మించారు. 2010లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించి గురువులకు సన్మానం చేశారు. పట్టణ ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 2022లో కళాశాల 50 వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రారంభం నాటి నుంచి చదువుకున్న 50 బ్యాచ్‌ల పూర్వ విద్యార్థులను ఒక వేదికపైకి తెచ్చారు. ఇందుకోసం అన్ని గ్రూపుల సభ్యులతో కలిసి కమిటీ ఏర్పాటు చేశారు. టీంగా పని చేసి ఆరు నెలలు కష్టపడ్డారు. 1971 నుంచి చదువుకున్న 50 గ్రూపుల విద్యార్థుల వివరాలు సేకరించి స్వర్ణోత్సవ వేడుకలకు ఆహ్వానించి ఘనంగా నిర్వహించారు.

- ఫ్యాక్షన్ ఘర్షణల మధ్యనే విద్యకు ప్రాధాన్యం
- జూనియర్ కళాశాల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి
- దాతల సహకారంతో స్థల సేకరణ
- నాటకాల ద్వారా కార్పస్ ఫండ్ చెల్లింపు
- 1971లో కాలేజీ ఏర్పాటు
- 50 వసంతాల అద్భుత ఘట్టం ఆవిష్కరణ
- అన్ని బ్యాచ్‌ల విద్యార్థుతో సమ్మేళనం
- గురువులందరికీ సన్మానం
- నేడు స్వర్ణోత్సవ స్థూపం ఆవిష్కరణ

GOLDEN JUBILEE 50 Years 1971 - 2022 CELEBRATION GOVT. JUNIOR COLLEGE PATTIKONDA

ఉద్వేగం...ఉత్సాహం కలగలిసిన సంబరం


పూర్వ విద్యార్థుల కలయిక అంటే సాధారణంగా ఆ ఏడాది తమతో కలిసి చదువుకున్న తోటి మిత్రులతో జరుపుకోవడం సర్వసాధారణం. అయితే స్వర్ణోత్సవాల సందర్భంగా కళాశాల ఆరంభం నుంచి చదువుకున్న వారందరినీ ఒకే వేదికపైకి తీసుకు రావాలనుకున్నారు. ఒక తరగతికి చెందిన వంద మంది విద్యార్థులు కలిస్తేనే ఎంతో సందడిగా ఉంటుంది. అలాంటిది వేలాది మంది ఒకే వేదికపైకి చేరితే ఆ సంబరం మరింత అద్భుతంగా ఉంటుందని భావించారు. ఆ ఉత్సాహంతో.. ఉద్వేగంతో 2022 డిసెంబరు 10న జరిగిన స్వర్ణోత్సవాలకు తరలివచ్చారు. తమతో చదువుకున్న మిత్రులతో ఉల్లాసంగా గడిపారు. వేలాది పూర్వ విద్యార్థుల నడుమ జరిగిన ఆ సంబరాన్ని మదిలో దాచుకున్నారు. గురువులకు పాదాభివందనం చేశారు. వారిని సత్కరించి గౌరవాన్ని చాటుకున్నారు.

ఆ మధుర ఘట్టానికి గుర్తుగా..

స్వర్ణోత్సవాలకు గుర్తుగా కళాశాల ఆవరణలో ఒక చిహ్నం ఏర్పాటు చేయాలని పూర్వ విద్యార్థులు భావించారు. కళాశాల ఆవరణలో స్థూపం నిర్మాణం పూర్తి చేశారు. జనవరి 7వ తేదీ స్థూపాన్ని ఆవిష్కరించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ కార్యక్రమాన్ని కూడా ఓ పండగ వాతావరణంలా నిర్వహించనున్నారు. ఇందుకు ఇప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి.



కళాశాల 1971-73 మొదటి బ్యాచ్



1986 బ్యాచ్



1987 - 89 బ్యాచ్



అప్పటి జూనియర్ కళాశాల మెయిన్ గేట్ (ఫైల్)

కళాశాల ఎంతో నేర్పింది.. మేం చేస్తున్నది కొంతే



మధ్యతరగతి కుటుంబంలో పుట్టిన నేను సాధారణ మార్కులతో 10వ తరగతి పూర్తి చేసి కళాశాలలో చేరాను. కళాశాల ఎందరో మిత్రులను నాకు పరిచయం చేసింది. ఆడుతూ పాడుతూ మిత్రులతో కళాశాలలో గడిపిన జ్ఞాపకాలు ఇప్పటికి నా మనసులో పదిలంగా ఉన్నాయి. ఇంటర్‌లో కూడా సాధారణ మార్కులు వచ్చాయి. మా జువాలజీ అధ్యాపకుడు కుళ్లాయప్ప సార్ నాకు ఆ సమయంలో ఎంతో ధైర్యాన్నిచ్చారు. చదవాలి, నేర్చుకోవాలి అన్న తపన నీలో ఉంది. ఎంసెట్ రాయి అని చెప్పారు. ఆయన ఇచ్చిన సలహాతో ఎంసెట్ రాసి ఎంబీబీఎస్ సీట్ సాధించాను. వైద్య వృత్తిలో మంచి పేరు సంపాదించాను. ఆ తర్వాత ఎండీ, డీఎం పూర్తి చేసి తిరుపతి స్విమ్స్ ఆసుపత్రిలో ప్రొఫెసర్‌గా పని చేస్తున్నాను. నేను ఈ స్థితికి రావడానికి కారణం జూనియర్ కళాశాలే. మా కళాశాలలో చదువుకున్న ఎందరో ఎంతో ఉన్నతమైన స్థానాల్లో ఉన్నారు. కళాశాలకు మేం ఎంత చేసినా తక్కువే.

- డాక్టర్ రామారావు, పూర్వ విద్యార్థి

షెడ్‌లలో చదువుకున్నాం



1971లో కళాశాల ప్రారంభం కావడంతో నేను అడ్మిషన్ కోసం వెళ్లాను. మొదటి ప్రిన్సిపాల్‌గా రామచంద్రమూర్తి నియమితులయ్యారు. దీంతో రామ్ పేరు ఉన్న విద్యార్థినినే మొదటగా తీసుకోవాలని భావించారు. దీంతో అడ్మిషన్‌కు వచ్చిన విద్యార్థులలో రామ్ అన్న పదం నా పేరులోనే ఉండడంతో మొదటి అడ్మిషన్ నాకు ఇచ్చారు. 50 వసంతాలు పూర్తి చేసుకున్న కళాశాలలో నేనే మొదటి విద్యార్థి కావడం ఎంతో గర్వంగా ఉంది. కళాశాల మొదట్లో భవనాలు లేకపోవడంతో రేకుల షెడ్డులోనే తరగతులు నిర్వహించేవారు. ఎండకు ఇబ్బందులు పడుతూనే కళాశాల చదువును పూర్తి చేశాం. అప్పట్లో ఎండవేడికి మాకు కలిగిన ఇబ్బందికంటే ఇంటర్ కళాశాల అందుబాటులో ఉందన్న ఆనందం ఎక్కువగా ఉండేది.

- రామ్మోహన్, కళాశాల మొదటి విద్యార్థి

జీవిత పాఠం కళాశాలలోనే నేర్చుకున్నాను



మా కళాశాలలో గురుదేవులు నేర్పించిన చదువుతోనే నేటి ఉద్యోగం, జీవితం. నా జీవితంలోని ప్రతిపేజీలోనూ అది ప్రతిబింబిస్తుంది. ఉన్నతంగా ఎలా జీవించాలి, పది మందికి ఎలా సహాయం చేయాలి అని మాగురువుల నేర్పారు.

- అమీనాబీ, అగ్రికల్చర్ డిప్యూటీ డైరెక్టర్, తెలంగాణ

గురువులు చూపిన మార్గనిర్దేశం, అండగా నిలిచిన స్నేహం



నా కళాశాల అనుభవాలు పంచుకోవడం ఆనందంగా ఉంది. మేం చదువుకున్న తరగతి గదులు మాకు విజ్ఞానాన్ని అందించిన వారధులు. గురువులు నేర్పిన పాఠాలు, చేసిన మార్గనిర్దేశాలు నేటి మా జీవన విధానాలకు సాక్ష్యాలు. అల్లరితోపాటు స్నేహితులతో పంచుకున్న గడిపిన క్షణాలు తీపి గుర్తులు. పూలరెమ్మలతో చేసిన గాలిబుడగలు, వేసవిలో వారితో కలిసి తిన్న ఐస్‌క్రీంలు అన్నీ గతాన్ని గుర్తు చేస్తున్నాయి. - లక్ష్మీబాయి, మార్కెటింగ్ డైరెక్టర్, తెలంగాణ

ఈ జీవితం గురువులు పెట్టిన భిక్ష



పత్తికొండకు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న గుండు తండా అనే గిరిజన గ్రామం మాది. ఐదో తరగతి వరకు చెట్టుకింద గ్రామంలో ఉన్న బడిలో చదివాను. అమ్మకు చదువంటే ఇష్టం కావడంతో నన్ను పత్తికొండ హాస్టల్లో ఉంచి చదివించింది. ఆ తర్వాత బయట మిత్రులతో కలిసి రూంలో ఉంటూ ఇంటర్ కళాశాలలో చేరాను. అక్కడ గురువులు చెప్పిన చదువులు, వారు చెప్పిన మంచి విషయాలు భవిష్యత్‌లో ఏం చేయాలన్న ఆలోచనను కలిగించాయి. మ్యాథ్స్ అధ్యాపకులు సర్వేశ్వరావు, నాగేశ్వరరావు ఇంజనీరింగ్ వైపు వెళ్లాలని మార్గనిర్దేశం చేశారు. దీంతో ఎంసెట్ ద్వారా సీటు సాధించి ఇంజనీరింగ్ పూర్తి చేశాను. ప్రస్తుతం ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ డిప్యూటీ ఇంజనీర్‌గా పని చేస్తున్నాను. నాకు ఇంతటి అవకాశం రావడానికి నాడు నా గురువులు పెట్టిన భిక్షగానే భావిస్తాను.

- క్రిష్ణానాయక్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఇరిగేషన్

ఫ్యాక్షన్ గ్రామం నుంచి కస్టమ్స్ ఆఫీసర్‌గా వచ్చాను



మాది దేవనకొండ మండలం కప్పట్రాళ్ల గ్రామం. మా గ్రామంలో ఫ్యాక్షన్ ఎక్కువ అలాంటి వాతావరణంలో ఐదో తరగతి పూర్తి చేశాను. అమ్మకు నన్ను చదివించాలని ఆశ. దీంతో పత్తికొండలో రూమ్ తీసి మాకు తోడుగా నాన్నమ్మను ఉంచింది. అలా హైస్కూల్ చదువు పూర్తి చేసుకొని ఇంటర్‌లోకి ప్రవేశించాను. మేం చదివే సమయంలో స్టూడెంట్ ఆర్గనైజేషన్స్ కళాశాలలో కీలకంగా పని చేసేవి. నేను ఎస్ఎఫ్ఐలో పని చేసేవాడిని. అల్లరి ఎంత చేసినా తరగతిలో అధ్యాపకులు చెప్పిన పాఠాలను ఎప్పుడు అశ్రద్ధ చేయలేదు. అప్పటి అధ్యాపకులు విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ఎంతగానో కృషి చేసేవారు. అధ్యాపకుల మంచిమాటలు భవిష్యత్ ఏం చేయాలో నేర్పించాయి. ఎస్ఎఫ్ఐ నాలో దేన్నయినా ప్రశ్నించడం నేర్పించింది. ఇంటర్ తరువాత ఎంసెట్ ద్వారా ఇంజనీరింగ్ పూర్తి చేసి ప్రస్తుతం ముంబాయిలో కస్టమ్స్ అసిస్టెంట్ కమిషనర్‌గా పని చేస్తున్నాను. నా ప్రస్థానంలో పత్తికొండ జూనియర్ కళాశాల ఎంతో కీలకం. అందుకే కళాశాలలో పూర్వ విద్యార్థులు ఏ కార్యక్రమం నిర్వహించినా ఎంత దూరంలో ఉన్నా హాజరై ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటాను.

- నరేష్, ఇండియన్ కస్టమ్స్ అసిస్టెంట్ కమిషనర్, ముంబాయి

నేడు 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్'

ముత్యాల ముగ్గుల పోటీలు

కర్నూలు(కల్చరల్), జనవరి 6: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని 'ఆంధ్రజ్యోతి- ఏబీఎన్ నిర్వహిస్తున్న కెనరా బ్యాంక్ ముత్యాల ముగ్గుల పోటీలు... పవర్డ్ బై ఎయిమ్స్ విద్యాసంస్థలు, బెంగళూరు, రియల్ పార్టనర్ స్వర్ణసీమ సుకేతన' ఆధ్వర్యంలో ఆదివారం (నేడు) ఉదయం 10 గంటలకు కర్నూలు నగరంతో పాటు, ఆదోని పట్టణాల్లో జరుగనున్నాయి. కర్నూలు సిటీ ఏ క్యాంపులోని మాంటిస్సోరి స్కూల్ (కలెక్టరేట్ వెనుక) మైదానంలో ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయ్యాయి. విజేతలకు ప్రథమ బహుమతి రూ.6వేలు, ద్వితీయ బహుమతి రూ.4వేలు, తృతీయ బహుమతి రూ.3వేలు అందజేస్తారు. ముగ్గులు వేసిన ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహక బహుమతి ఉంటుంది. వివరాలకు 9291 697777, 83414 67704 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు. ఆదోని పట్టణంలోని మిల్టన్ గ్రామర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ మైదానంలో ముగ్గుల పోటీలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. వివరాలకు 9440238279, 9640551145 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని నిర్వాహకులు తెలిపారు.



రేపు స్పందన

కర్నూలు (కలెక్టరేట్), జనవరి 6: కర్నూలు కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ జి.సృజన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాలు, మున్సిపల్, డివిజన్ స్థాయిల్లో కూడా స్పందన కార్యక్రమం యథావిధిగా కొనసాగుతుందన్నారు. ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో తెలియజేయాలని కలెక్టర్ కోరారు.

ఎస్మా ప్రయోగంపై అంగన్‌వాడీల ఆగ్రహం

- జీఓను రద్దు చేయాలని డిమాండ్
- కర్నూలులో వినూత్నంగా ఆందోళన
- ఆలూరులో చెప్పులతో కొట్టుకొని నిరసన

కర్నూలు(హాస్పిటల్), జనవరి 6: అంగన్‌వాడీల సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి అత్యవసర సేవల కింద చీకటి జీఓను తీసుకుని వచ్చి ఎస్మా చట్టాన్ని ప్రభుత్వం ప్రయోగించడంపై అంగన్‌వాడీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్నూలు, ఎమ్మిగనూరు, ఆదోని, మంత్రాలయం, ఆలూరు, పత్తికొండ, కోడుమూరు తదితర ప్రాంతాల్లో అంగన్‌వాడీలు రెట్టింపు ఆగ్రహంతో సమ్మె, నిరసన కార్యక్రమాలను చేపట్టారు. కర్నూలు నగరంలోని శ్రీకృష్ణ దేవరాయల సర్కిల్‌లో సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అంగన్‌వాడీల ప్రభుత్వం మొద్దునిద్ర వీడి తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిద్రపోతూ వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు మాట్లాడుతూ సమ్మెను నిషేధిస్తూ ప్రభుత్వం జీఓను జారీ చేయడం సరికాదని మండిపడ్డారు. ముందుగానే సమ్మె నోటీసు ఇచ్చి నిరసనలు ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వానికి ఏ మాత్రం కూడా దయ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీల సంఘం జిల్లా గౌరవాధ్యక్షురాలు పి.నిర్మల, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప, సీఐటీయూ జిల్లా నాయకులు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



ఆలూరులో చెప్పులతో కొట్టుకుంటూ అంగన్‌వాడీల నిరసన

జగన్‌కు ఓటు వేసి తప్పుచేశాం

ఆలూరు రూరల్: 'సమస్యలను పరిష్కరిస్తామని హామీలు ఇవ్వడంతో జగనన్నకు ఓట్లు వేసి గెలిపించి తప్పు చేశామని, ఇప్పుడు మా చెప్పులతో మేము కొట్టుకునే పరిస్థితి వచ్చిందని' అంగన్‌వాడీ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆలూరులో అంగన్‌వాడీలు శనివారం చెప్పులతో కొట్టుకుంటూ నిరసన వ్యక్తం చేశారు. సమస్యలను పరిష్కరించకుండా అహంకార ధోరణితో ఆరు నెలల వరకు సమ్మె నిషేధిస్తూ ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం దారుణమని అంగన్‌వాడీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో తమసత్తా ఏమిటో నిరూపిస్తామని హెచ్చరించారు. ఇక జన్మలో జగన్ పార్టీకి ఓటు వేసేది లేదంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ నాయకులు జయశ్రీ, భారతి, పుష్పవతి, లక్ష్మి, సరస్వతి, ప్రభావతి, సుజాతమ్మ, వెంకటలక్ష్మి, సీపీఎం నాయకులు కేపీ నారాయణస్వామి, షాకీర్, కృష్ణా, డీవైఎఫ్ఐ షైనా, రైతుసంఘం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీలు

'రెండు నెలల్లో మా ప్రభుత్వం పోతాదంటావా..?'

- మాకు శాపనార్థాలు పెడితే మీరే చెడిపోతారు
- వితంతు మహిళపై ఎమ్మెల్యే సాయి ఆగ్రహం



మహిళపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే

ఆదోని రూరల్, జనవరి 6: గడప గడప కార్యక్రమంలో నిలదీసిన ఓ మహిళపై ఆదోని ఎమ్మెల్యే వై.సాయి ప్రసాద్ రెడ్డి తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. ఏకంగా స్టేజిపైకి పిలిపించి ఆమెకు క్లాస్ తీసుకున్నారు. ఈ సంఘటన శనివారం ఆదోని ఎంపీడీఓ కార్యాలయంలో చోటు చేసుకుంది. పింఛన్ల పంపిణీకి వచ్చిన ఎమ్మెల్యే టీడీపీ తీసుకొచ్చిన సూపర్ సిక్స్ పథకాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే క్రమంలో ఇటీవల పెద్దతుంబళం గ్రామంలో గడపగడపకు వెళ్లినప్పుడు ఆగ్రహం వ్యక్తం చేసిన వితంతు మహిళ దయ్యాల లక్ష్మిని స్టేజిపైకి పిలిపించారు. ఈ సందర్భంగా ఆమెను ఉద్దేశించి ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి అవమానపరిచేలా మాట్లాడిన తీరు సర్వత్రా విమర్శలకు తావిస్తోంది. మీ ఇంటి వద్దకొస్తే 'రెండు నెలల్లో మీ ప్రభుత్వం పోతాదని అంటావా. బాగొచ్చావు.. బాగచేశావు పో అంటూ మాకే శాపనార్థాలు పెడతావా...' అంటూ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి రెచ్చిపోయారు. 'మాకు శాపనార్థాలు పెడితే మీరే చెడిపోయేదంటూ' ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి వ్యాఖ్యలకు స్టేజి కింద ఉన్న వారంతా ఒక్కసారిగా నవ్వారు. సదరు మహిళ మాత్రం కొంచెం భయపడుతూ కనిపించింది. ఎమ్మెల్యే వ్యవహారంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల పేరిట మోసం

● నిరుద్యోగుల నుంచి రూ.40 లక్షలు వసూలు

నంద్యాల క్రైం, జనవరి 6 : నంద్యాల పట్టణంలో ఓ వ్యక్తి నిరుద్యోగులకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు ఇప్పిస్తానని ఆశ చూపి డబ్బులు దండుకొని మోసం చేశాడు. ఈ విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. ప్రొద్దుటూరుకు చెందిన కిరణ్‌కుమార్‌రెడ్డి నంద్యాల పట్టణంలోని ఎన్‌జీవోస్ కాలనీలో ఓ ఇంటిని అద్దెకు తీసుకొని నివసిస్తున్నాడు. హైదరాబాద్‌లోని ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలలో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికి శ్రీకాకుళం, వైజాగ్, విజయవాడ, అనంతపురం, బేతంచెర్ల పట్టణాలకు చెందిన నిరుద్యోగులను నమ్మించాడు. ఒక్కొక్కరి నుంచి రూ.60 వేల నుంచి రూ.3 లక్షల వరకు రూ.40 లక్షల దాకా వారి ఖాతాల నుంచి ఫోన్‌పే ద్వారా ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నాడు. ఉద్యోగాలు ఎప్పుడు ఇప్పిస్తావంటూ నిరుద్యోగులు కిరణ్‌కుమార్‌రెడ్డిని పలుమార్లు అడిగితే.. అదిగో ఇదిగో అంటూ తప్పించుకునేవాడు. ఇటీవల కొందరు అతడికి ఫోన్ చేసి ఉద్యోగమైనా ఇప్పించు.. లేదంటే డబ్బు వాపస్ ఇవ్వు అని నిలదీశారు. దీనికి ఉద్యోగా లు ఇప్పిస్తాను ఓపిక పట్టండి.. పదేపదే విసిగిస్తే మీ మీద పోలీసు కేసు పెడతానని బెదిరించాడు. దీంతో నిరుద్యోగులు శనివారం నంద్యాలలో అతడు ఉంటున్న ఇంటి వద్దకు వెళ్లి వాకబు చేయగా ఈ నెల 1వ తేదీనే ఖాళీ చేసి వెళ్లినట్లు తెలుసుకొని అవాక్కయ్యారు. నంద్యాల రెండో పట్టణ పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించారు. బాధితుల నుంచి ఫిర్యాదు తీసుకున్న సీఐ కె. రాజారెడ్డి కేసు నమోదు చేసుకొని నిందితుడి కోసం గాలిస్తున్నారు.

19 మంది ఎస్‌ఐల బదిలీ

కర్నూలు, జనవరి 6: కర్నూలు జిల్లా వ్యాప్తంగా 19 మంది ఎస్‌ఐలను బదిలీ చేస్తూ ఎస్పీ జి.కృష్ణకాంత్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయినవారిలో ఎక్కువమంది వీఆర్‌కు వెళ్లగా మరికొందరికి స్థానచలనం కలిగించారు. బదిలీ అయిన వారు తక్షణమే కేటా యించిన స్థానాల్లో విధుల్లోకి వెళ్లాలని ఎస్పీ సూచించారు. బదిలీ పొందిన ఎస్‌ఐల వివరాలు..

పేరు	ప్రస్తుత స్థానం	బదిలీ స్థానం
వి.శ్రీనివాసులు	హొళగుంద పీఎస్	వీఆర్, కర్నూలు
టీవీఎన్ చిరంజీవి	కర్నూలు త్రీటౌన్ పీఎస్	వీఆర్, కర్నూలు
ఎం.మహ్మద్ రఫి	వీఆర్ కర్నూలు	
	అటాచ్డ్ తాలుకా యుపీఎస్	వీఆర్, కర్నూలు
జాఫర్ హుస్సేన్	కర్నూలు వన్‌టౌన్ పీఎస్	వీఆర్, కర్నూలు
యు.ఎర్రన్న	వీఆర్ కర్నూలు,	
	అటాచ్డ్ కర్నూలు తాలుకా	వీఆర్, కర్నూలు
కేపీ ప్రహ్లాద	మంత్రాలయం పీఎస్	వీఆర్, కర్నూలు
ఎం.కేశవ	ఉమెన్ పీఎస్,	
	డీఎస్‌బీ, కర్నూలు, అటాచ్డ్	కర్నూలు ఎలక్షన్ సెల్
మహ్మద్ ఆలీఖాన్	కర్నూలు తాలుకా యుపీఎస్	డీఎస్‌బీ, కర్నూలు
సోమ్లా నాయక్	కర్నూలు వన్‌టౌన్ పీఎస్,	
	అటాచ్డ్ కె.నాగులాపురం	డీఎస్‌బీ, కర్నూలు
వేణుగోపాల్‌రాజు	మంత్రాలయం పీఎస్	డీఎస్‌బీ, కర్నూలు
ఎన్.సీ.మల్లికార్జున	ఫ్యాక్షన్ జోన్, కర్నూలు	డీఎస్‌బీ, కర్నూలు
సి.ఖాజావలి	కర్నూలు టూటౌన్ పీఎస్	డీఎస్‌బీ, కర్నూలు
ఎం.ప్రేమ	కె.నాగులాపురం పీఎస్,	
	(అటాచ్డ్ దిశా పీఎస్, కర్నూలు)	దిశా పీఎస్, కర్నూలు
కె.గోపీనాథ్	కర్నూలు టూటౌన్, పీఎస్	సీసీఎస్, కర్నూలు
బి.దేవమణి	సీసీఎస్, కర్నూలు	పీసీఆర్, ఆదోని
ఎల్.విజయలక్ష్మి	ఆదోని త్రీటౌన్ పీఎస్	వీఆర్-ఎస్పీ, కర్నూలు
ఎం.రామయ్య	ఆదోని త్రీటౌన్ పీఎస్	వీఆర్-ఎస్పీ, కర్నూలు
పి.శోభారాణి	వీఆర్, కర్నూలు (అటాచ్డ్	
	కర్నూలు టూటౌన్ యుపీఎస్)	వీఆర్-ఎస్పీ, కర్నూలు
జి.రాజన్న	కర్నూలు ట్రాఫిక్ పీఎస్	వీఆర్-ఎస్పీ, కర్నూలు

సభా స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ


మైదానాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ

ఆళ్లగడ్డ, జనవరి 6: టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఈ నెల 9వ తేదీన ఆళ్లగడ్డకు వస్తుండటంతో కందుకూరు రోడ్డులోని బీటీఆర్ పాఠశాలకు ఎదురుగా 12 ఎకరాల్లో ఏర్పాటు చేసిన సభా వేదిక స్థలాన్ని ఆళ్లగడ్డ డీఎస్పీ వెంకటరామయ్య శనివారం పరిశీలించారు. సభా వేదిక నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్న వ్యక్తులను మాజీ సీఎం చంద్రబాబునాయుడుకు హెలిప్యాడ్ ఎక్కడ ఏర్పాటు చేశారని, పార్కింగ్, ఎంత మంది ప్రజలు వస్తారన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈయన వెంట పట్టణ సీఐ రమేష్‌బాబు, రూరల్ సీఐ హనుమంతనాయక్, విద్యాసాగర్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

మున్సిపల్ కార్యాలయం ముట్టడి

● 12వ రోజుకు చేరిన నిరవధిక సమ్మె

● ఆందోళన ఉధృతం చేస్తామన్న కార్మికులు


ఆకులు తింటూ నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

నంద్యాల టౌన్, జనవరి 6: నంద్యాల మున్సిపల్ కార్యాలయాన్ని కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ మున్సిపల్ కార్మికులు ముట్టడించారు. శనివారం మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మె 12వ రోజుకు చేరుకుంది. సీఐటీయూ పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్, కార్యదర్శి గౌస్, కార్మిక సంఘం నాయకులు కృష్ణయ్య, భాస్కరాచారి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ప్రధాన గేటును దిగ్బంధించారు. అక్కడే బైఠాయించి ధర్నా చేశారు. గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేంత వరకు సమ్మెను విరమించబోమని, మరింత ఉధృతం చేస్తామని సీఐటీయూ, కార్మిక సంఘం నాయకులు స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీల్లో పని చేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ధ్వజమెత్తారు. జీతాలు పెంచాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీసం వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పట్టించుకోని వైసీపీ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో గుణపాఠం చెప్పకతప్పదని హెచ్చరించారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు రిలే నిరాహార దీక్షను 4వ రోజు చేశారు. ఆకులు తింటూ వినూత్న తరహాలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. సీఐటీయు, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో విడివిడిగా నిర్వహించిన మున్సిపల్ కార్మికుల ఆందోళన కార్యక్రమాలకు ఐయుఎంఎల్ నాయకులు మద్దతు తెలిపి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు డి. శ్రీనివాసులు, కార్యదర్శి భూమా శ్రీనివాసులు, భారీ సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

కలెక్టర్ జి. సృజన


మాట్లాడుతున్న కలెక్టర్ డా.జి. సృజన

కర్నూలు(కలెక్టరేట్), జనవరి 6: ఎన్నికల కమిషన్ సూచించిన నిబంధనలను పాటించాలని ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.జి. సృజన అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక జి.పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో సెక్టార్ ఆఫీసర్లు, సెక్టార్ పోలీసు ఆఫీసర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎన్నికల విధులు నిర్వహించే సమయంలో ఏయే పనులు చేయాలి.. ఏవి చేయకూడదనే విషయాలను విపులంగా వివరించారు. ఆయా పోలింగ్ స్టేషన్లలో నిర్దేశించిన కనీస సౌకర్యాల ఏర్పాటుపై మ్యాపింగ్ చేయాల్సి ఉంటుందన్నారు. ప్రతి సెక్టారు అధికారి పరిధిలో 13 నుంచి 14 పోలింగ్ స్టేషన్‌లు ఉండవచ్చుని, కనీస సౌకర్యాలు ఉన్నాయా లేదా అని సెక్టార్ అధికారి సెక్టార్ పోలీసు ఆఫీసర్ కలిసి పరిశీలించాలని ఆదేశించారు. తాగునీరు, ర్యాంపు, ఫర్నీచర్, విద్యుత్, టాయిలెట్లు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈ నెల 31వ తేదీలోపు రెండు సార్లు పోలింగ్ స్టేషన్లను సంబంధిత అధికారులు పరిశీలించాలన్నారు. అనంతరం ఎస్పీ కృష్ణకాంత్ మాట్లాడుతూ ఎన్నికల్లో సెక్టారు ఆఫీసర్లు, సెక్టారు పోలీసు ఆఫీసర్ల పాత్ర కీలకంగా ఉంటుందన్నారు. విధులను బాధ్యతగా నిర్వహించాలన్నారు. సెక్టారు పోలీసు ఆఫీసర్లు వారికి కేటాయించిన లోకేషన్లను తరచుగా తనిఖీ చేసి సమస్యలు సృష్టించే వ్యక్తులు, సమస్యాత్మక గ్రామాల పోలింగ్ కేంద్రాల వివరాలను సెక్టార్ ఆఫీసర్లకు ఇచ్చినట్లయితే వారు జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకెళ్తారని సూచించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ భార్గవ్‌తేజ మాట్లాడారు. కార్యక్రమంలో జేసీ నారపురెడ్డి మౌర్యా, ఆదోని సబ్ కలెక్టర్ శివ్‌నారాయణశర్మ, డీఆర్వో మధుసూదన్‌రావు, కర్నూలు ఆర్డీవో హరిప్రసాద్, పత్తికొండ ఆర్డీవో రామలక్ష్మి పాల్గొన్నారు.

జైలు తనిఖీ


ఆహారాన్ని రుచి చూస్తున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వెంకట నాగ శ్రీనివాసరావు

కర్నూలు(లీగల్), జనవరి 6: నగర సమీపంలోని పంచలింగాలలో ఉన్న జిల్లా జైలును జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీహెచ్ వెంకట నాగ శ్రీనివాసరావు శనివారం తనిఖీ చేశారు. ఖైదీల గదులు, రికార్డులు, వారికి అందిస్తున్న మెనూను పరిశీలించారు. ఖైదీలకు ఇస్తున్న భోజనాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖైదీలకు అవసరమైన న్యాయ సహాయాన్ని ఉచితంగా అందజేస్తామని అన్నారు. అర్హులైన ఖైదీలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదిస్తే తాము న్యాయ సహాయాన్ని అందిస్తామని తెలిపారు. ఈయనతో పాటు చీఫ్ డిఫెన్స్ లీగల్ ఎయిర్ కౌన్సిల్ మనోహర్, జిల్లా జైలు పర్యవేక్షణాధికారి ఘనే నాయక్ తదితరులు ఉన్నారు. ఆ తర్వాత ఆయన స్థానిక నగరంలోని మహిళా జైలును కూడా తనిఖీ చేశారు.

చట్టబద్ధ పాలన గాడి తప్పింది

టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీటీ నాయుడు

కర్నూలు(అర్బన్), జనవరి 6: రాష్ట్రంలో రాష్ట్రంలో చట్టబద్ధ పాలన గాడి తప్పిందని, దారిలోకి రావాలంటే చంద్రబాబు రావాల్సిందేనని జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బీటీ నాయుడు అన్నారు. శనివారం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక శాంతి భద్రతలు కరువయ్యాయని, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ సామాజిక వర్గాలు, మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో కులాలు, మతాల పేరుతో విడదీసి ఒకరిపై ఒకరికి ద్వేషం కలిగించేలా రెచ్చగొట్టించి గడిచిన నాలుగున్నేరేళ్ల కాలం పబ్బం గడుపుకున్నారని ధ్వజమెత్తారు. వైసీపీ పాలనలో అన్ని వర్గాలు దగా పడ్డాయని, ప్రభుత్వ ప్రైవేట్ అనే తేడా లేకుండా పిల్ల సైకో నాయకులు కూడా ఆస్తులు, భూములు కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. వైసీపీని గద్దె దింపేందుకు, ప్రజలను చైతన్యం చేసేందుకు చంద్రబాబు జిల్లాల పర్యటనకు శ్రీకారం చుట్టారని తెలిపారు. రా కదలిరా.. అంటూ శంఖారావం పేరుతో అన్ని పార్లమెంట్ల పరిధిలో బహిరంగ సభలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ సభల ద్వారా టీడీపీ సూపర్ సిక్స్ పథకాలైన మహాశక్తి, యువగళం, అన్నదాత, బీసీ రక్షణ చట్టం, ఇంటింటికి నీరు, పూర్ టు రిచ్ అనే కార్యాక్రమాలు ఎలా చేపడతామనే దానిపై ప్రజలకు వివరిస్తారని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో బాబు ష్యూరిటీ, భవిష్యత్‌కు గ్యారంటీ అనే కార్యక్రమం ద్వారా ఇంటింటికి టీడీపీ కార్యక్రమం ద్వారా 75 శాతం ప్రజలకు వివరిస్తూ బాండ్లు అందజేస్తున్నామని వివరించారు. బీసీ వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించేందుకు వారి పర్యటనలో బీసీ రాష్ట్ర స్థాయి నాయకులు హాజరు కానున్నారని, సమస్యలను వివరించాలని కోరారు.

నిందితుడి అరెస్టు

వివరాలు వెల్లడించిన ఆత్మకూరు డీఎస్పీ


నిందితుడిని మీడియా ఎదుట హాజరుపర్చిన ఆత్మకూరు డీఎస్పీ శ్రీనివాసరావు

ఆత్మకూరు, జనవరి 6: ఆత్మకూరు పట్టణ శివార్లలోని పంట పొలాల్లో ఓ మహిళపై అత్యాచారయత్నానికి పాల్పడిన నిందితుడ్ని పోలీసులు అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. శనివారం ఆత్మకూరు పోలీసుస్టేషన్‌లో డీఎస్పీ శ్రీనివాసరావు నిందితుడ్ని మీడియా ఎదుట హాజరుపర్చి వివరాలు వెల్లడించారు. ఆత్మకూరు మండలం కరివేన గ్రామానికి చెందిన శంకరయ్య అనే యువకుడు మద్యం తాగి శుక్రవారం ఉదయం పట్టణ శివార్లలోని పొలానికి వచ్చిన మహిళపై అత్యాచారయత్నానికి పాల్పడినట్లు తెలిపారు. ఆ సమయంలో మహిళ బంధువులు అటు రావడంతో నిందితుడు సమీపంలోని మొక్కజొన్న చేనులోకి వెళ్లి దాక్కున్నాడన్నారు. జొన్న చేనులో ఉన్న నిందితుడ్ని అరెస్టు చేశామని తెలిపారు. నిందితుడు శంకరయ్య గతంలో కూడా పట్టణ శివార్లలో మార్నింగ్ వాక్‌కు వచ్చిన మహిళపై దాడి చేసినట్లు తెలిపారు. 24గంటల్లోగా నిందితుడ్ని పట్టుకున్న ఆత్మకూరు సీఐ నాగభూషణ్, ఎస్సైలు జీ.కృష్ణమూర్తి, వెంకటనారాయణరెడ్డిలను ఆయన అభినందించారు.

NANDYAL MUNICIPALITY

e-procurement Tender Notice No. 39/2023-24/E1, Dt.05-01-2024, 40/2023-24/E1, Dt. 05-01-2024 and 41/2023-24/E1, Dt. 05-01-2024

గడప గడపకు మన ప్రభుత్వం నిధులు, యం.పి. నిధులు 15వ ఆర్థిక సంఘ నిధులు, KUDA నిధులు మరియు మునిసిపల్ సాధారణ నిధులతో రూ.482.55 లక్షలతో 36 పనులకు అర్హులైన కాంట్రాక్టర్ల నుండి టెండర్లు స్వీకరించబడును. వివరములకు e-procurement.gov.in నుండి పొందగలరు.

సం/- కమిషనరు, నంద్యాల పురపాలక సంఘము

ఆంధ్రజ్యోతి చిన్న ప్రకటన - పెద్ద స్పందన CLASSIFIEDS

EDUCATION

రాయలసీమ ఇంటీగ్రేటెడ్ డెవలప్మెంట్ మదర్ ఎడ్యుకేషన్ సొసైటీ వారి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పర్యవేక్షణలో లంబాడి, సుగాలి, ఎరుకల, చెంచ, ఎస్టీ విద్యార్థులకు ఒకటో తరగతి నుండి పదోతరగతి వరకు ఉచిత విద్యా త్వరపడండి తీసుకొని రావలసిన సర్టిఫికెట్స్ : క్యాస్ట్ మరియు ఇన్కమ్, విద్యార్థి ఆధార్, తల్లి ఆధార్, తండ్రి విద్యార్థి చదువుతున్న పాఠశాల నుండి స్టడీ సర్టిఫికేట్, బియ్యం కార్డ్ తీసుకొని రావలసి ఉంటుంది. వివరములకు : **బాలచంద్ర సమత విద్యా నికేతన్ టౌన్, నంద్యాల. సెల్ : 93988 37182.** AJL-155542

CHANGE OF NAME

I, **BUDDA SRIDEVI REDDY** (Old Name) R/o. H.No:2-128,Velpanur, Velugodu, Nandyal dist, AP., have changed my Mother name **BUDDA SREEDEVI** (New Name) S/o.BUDDA SESHA REDDY AJL-180209

ముస్లీం వివాహ సంబంధాలు

బిజినెస్, సాఫ్ట్‌వేర్, ప్రభుత్వ టీచర్స్, బ్యాంక్, పోస్టల్, రైల్వే, పోలీస్, డిఫెన్స్, డాక్టర్ సంబంధాలు కలవు. **స్టార్ ముస్లీం మ్యారేజ్ బ్యూరో**, నంద్యాల జిల్లా. సెల్ : **87908 44959.** (2వ సంబంధాలు కలవు) AJL-155548

HOUSE FOR SALE

కొత్తగా, నాణ్యవంతంగా నిర్మించిన ఇల్లు (2BHK) అమ్మకంనకు కలదు. (తిరుమలగిరి - జోన్ రోడ్, కర్నూలు నందు.) Slab Area : 1200 Sft, 30x45 West. Contact : **63043 88820** AJL-155668

కావలెను

★ మీ ఇంటి వద్దనే ఉంటూ ఓల్డ్ రికార్డు చూసి, న్యూ రికార్డులు వ్రాయుటకు స్త్రీ, పురుష అభ్యర్థులు 12 మంది కావలెను. నెలకు జీతం : 12000. సంప్ర॥ 7075656208 AJV_164615

సినిమా ఛాన్స్

★ నటనలో సులభమైన పద్ధతిలో 3 నెలల శిక్షణ. తక్కువ ఫీజు. సినిమాల్లో షార్ట్ ఫిలిమ్స్‌లో అవకాశం. NEHA FILM INSTITUTE, Ameerpet, Hyderabad-500016. call: 9347401194 & 9100099700 AJH-002034

WANTED

★ ఒమేగా హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులు/ పేషెంట్స్/ పిల్లలను చూసుకొనుటకు ఇంటి పని వంట పని చేయుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 20K ఫోన్: 8977639662, 8977639663 AJH-3515

FOR ADVERTISEMENTS CONTACT. Cell: 99854 11369

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన/ క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటన దారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి

మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరం

కర్నూలు, జనవరి 6: మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరమని అడిషనల్ ఎస్పీ టి.సర్కార్ అన్నారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ మైదానంలో జిల్లా స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఆర్ అడిషినల్ ఎస్పీ టి.సర్కార్, ఏఆర్ అడిషినల్ ఎస్పీ జి.నాగబాబు స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభించారు. మొదటి రోజు పోలీసు క్రీడాకారులు కవాతు నిర్వహించి వారి నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసు విధులు నిర్వహించి మానసిక ఒత్తిడిని జయించడానికి ఒక ఆటవిడుపులా క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయని, ప్రతి సంవత్సరం ఈ క్రీడలు నిర్వహిస్తామని చెప్పారు. జిల్లాలోని కర్నూలు, ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు సబ్ డివిజన్ల పోలీసులతోపాటు ఆర్మ్‌డ్ రిజర్వుడ్ పోలీసులు మొత్తం 105 మంది పాల్గొన్నారు. కార్యక్రమంలో కర్నూలు సబ్ డివిజన్ డీఎస్పీ విజయశేఖర్, ట్రైనీ డీఎస్పీ భావన, ఏఆర్ డీఎస్పీ ఇలియాజ్‌బాషా, సీఐలు, ఆర్‌ఐలు, ఎస్‌ఐలు, ఆర్ఎస్‌ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

'అనంత'లో లారీ- బైక్ ఢీ

ఇద్దరు ప్యాపిలి యువకుల దుర్మరణం


సునీల్‌బాబు (ఫైల్)


మోహన్ (ఫైల్)

యాడికి, జనవరి 6: అనంతపురంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్యాపిలికి చెందిన ఇద్దరు యువకులు దుర్మరణం పాలయ్యారు. యాడికి మండలం రాయలచెరువు గ్రామం వద్ద జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో వడ్డె సునీల్‌బాబు (22), కురుబ మోహన్ (24) అనే ఇద్దరు యువకులు దుర్మరణం చెందారు. నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం పీఆర్‌పల్లి గ్రామానికి చెందిన వడ్డె లక్ష్మీనారాయణ, కుమారుడు వడ్డె సునీల్‌బాబు, దబ్బర శ్రీరాములు కుమారుడు కురుబ మోహన్‌లు స్నేహితులు. అవివాహితులు. సునీల్ అరటికాయలు కోయడానికి కూలి పనులకు వెళ్లేవాడు. శనివారం సునీల్‌బాబు, మోహన్‌లు తమ సొంత పనుల నిమిత్తం తాడిపత్రికి వెళ్లారు. పనులు ముగించుకొని సొంత గ్రామానికి ద్విచక్రవాహనంలో బయలు దేరారు. యాడికి మండలం రాయలచెరువు గ్రామ సమీపాన జాతీయ రహదారిపై వీరు వెళ్తున్న ద్విచక్రవాహనాన్ని తాడిపత్రి వైపు వెళ్తున్న లారీ ఎదురుగా వేగంగా వచ్చి ఢీకొంది. ద్విచక్రవాహనంలోని సునీల్‌బాబు, మోహన్‌లు రోడ్డుపైకి ఎగిరిపడి తీవ్రగాయాలపాలై అక్కడికక్కడే మృతిచెందారు. ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన లారీని డ్రైవర్ ఆపకుండా వెళ్లాడు. కిలోమీటర్ దూరంలో లారీ ఆపి, డ్రైవర్ పరారయ్యాడు. మృతుల కు టుంబసభ్యుల ఫిర్యాదుమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.



జాబ్ క్యాలెండర్ పేరుతో మోసం



మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

కర్నూలు(అర్బన్), జనవరి 6: జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను జగన్మోహన్‌రెడ్డి మోసం చేశారని తెలుగు యువత పార్లమెంట్ అధ్యక్షుడు ఎస్ అబ్బాస్ అన్నారు. శనివారం టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేసి 2.30 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చిన సీఎం జగన్ నిరుద్యోగులను మోసం చేశారని మండిపడ్డారు. గత టీడీపీ ప్రభుత్వం రెండు డీఎస్సీలు నిర్వహించి 18 వేలమందికి ఉద్యోగాలు ఇచ్చిందని, జగన్ రెడ్డి ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదని అన్నారు. కార్యక్రమంలో మోతిలాల్, రాజు, శ్రీధర్ పాల్గొన్నారు.

రెండు వాహనాల్లో జయహో బీసీ జైత్ర యాత్ర

కర్నూలు(అర్బన్), జనవరి 6: జిల్లా వ్యాప్తంగా రెండు వాహనాల్లో చేపట్టిన జయహో బీసీ జైత్ర యాత్రను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం జిల్లా టీడీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి, పీజీ రాంపుల్లయ్య యాదవ్ సమకూర్చిన రెండు వాహనాల్లో ప్రచార యాత్రను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో బీసీ సెల్ నాయకులు సత్రం రామక్రిష్ణుడు, జె. తిరుపాల్‌బాబు, సంజీవలక్ష్మి, విజయలక్ష్మి, హయ్యత్‌మియా పాల్గొన్నారు.

మహానందిలో రూ.10 కోట్లతో వసతి గృహం

మహానంది, జనవరి 6: మహానంది క్షేత్రంలో భక్తులకు దేవదాయ శాఖ రూ.10.5 కోట్లతో ఆలయ పరిసరాల్లోని నాగనంది సమీపంలో వసతి గృహం నిర్మిస్తున్నట్లు ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం ఈవోతో పాటు దేవస్థానం ఇంజనీరింగ్ అధికారి శ్రీనివాసులు విజయవాడలోని దేవదాయశాఖ ప్రధాన కార్యాలయంలో వసతి గదుల నమూనా ఊహా చిత్రాలను విడుదల చేశారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి



ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న మహ్మద్ రఫి

కర్నూలు(ఎడ్యుకేషన్), జనవరి 6: సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రతను కల్పించాలని సంఘం జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. తమ డిమాండ్ల సాధన కోసం వారు చేస్తున్న సమ్మె శనివారానికి 18వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఎస్ఎస్ఏ ఉద్యోగుల సంఘం జేఏసీ నాయకులు మహ్మద్ రఫి మాట్లాడుతూ ప్రభుత్వం చర్చలకు పిలిచి డిమాండ్లను పరిష్కరించడంలో విఫలమైందని విమర్శించారు. ఎస్ఎస్ఏ ఉద్యోగులకు కావాల్సింది హెచ్ఆర్ఏ కాదని, రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఏ ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షుడు నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు ఎం.చంద్రశేఖర్ రాజు, కార్యదర్శులు రంగన్న, రమణ, వెంకటనాయుడు, మధుమోహన్, భాస్కర్, నాగరత్నమ్మ, శాంతికుమారి, అచ్చమ్మ, చిట్టెమ్మ పాల్గొన్నారు.

సమయ పాలన పాటించకుంటే చర్యలు

సి.బెళగల్, జనవరి 6: సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించకుంటే చర్యలు తప్పవని ఎంపీడీవో శ్రీనివాసులు హెచ్చరించారు. సి.బెళగల్, బురాన్‌దొడ్డి, కంబంధహల్, చింతమానుపల్లె సచివాలయాల సిబ్బంది సమయం పాటించడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఎంపీడీవోకు ఫిర్యాదు చేశారు. సచివాలయ సిబ్బంది సచివాల యాలకు ఎవరు ఎప్పుడు వస్తారో తెలియడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం సచివాలయ సిబ్బందితో ఎంపీడీవో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో సచివాలయాలను తనిఖీ చేసి సమయపాలన పాటించని సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈవోఆర్డీ సందీప్, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, పాల్గొన్నారు.

సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి

కర్నూలు(న్యూసిటీ), జనవరి 6: రాష్ట్రంలోని రజకులకు సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని ఏపీ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సి. గురుశేఖర్ డిమాండ్ చేశారు. శనివారం కార్మిక కర్షక భవన్‌లో సంఘం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం గురుశేఖర్ మాట్లాడుతూ రజకులకు భద్రత లేకపోవడంతో దాడులు ఎక్కువయ్యాయన్నారు. జిల్లా అధ్యక్షుడు ముక్కన్న, సి.శేషాద్రి, నగర అధ్యక్షురాలు జయమ్మ, సి.రాముడు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

కర్నూలు(ఎడ్యుకేషన్), జనవరి 6: స్థానిక బీక్యాంపులోని బీసీ భవన్‌లో శనివారం కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం నూతన క్యాలెండర్‌ను రవీంద్ర విద్యాసంస్థల వ్యవస్థాపకుడు జి.పుల్లయ్య, జిల్లా అధ్యక్షుడు కె. సోమేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జి.పుల్లయ్య మాట్లాడుతూ శాలివాహన సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలన్నారు. జిల్లా సంఘం అధ్యక్షుడు కె. సోమేష్ మాట్లాడుతూ ఈ ఏడాది పేద కుమ్మర విద్యార్థులకు పాలిటెక్నిక్, ఏపీఆర్‌జేసీ ఎంట్రెన్స్ కోచింగ్‌ను ఇప్పిస్తామని తెలిపారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో కుమ్మరులకు ఎమ్మెల్యే, ఎంపీ సీటు ఆయా రాజకీయ పార్టీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కే.పాండురంగస్వామి, కే.సురేష్, శ్రీశైలం నిత్యాన్నదాన సత్రం ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, మాజీ ప్రధాన కార్యదర్శి కె.లక్ష్మన్న, నగర గౌరవాధ్యక్షులు కె.లింగన్న, కె.మధు, పెద్ద ఈశ్వరయ్య, కె.నరసింహబాబు తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు

ఇందుమూలంగా యావన్మంది ప్రజలకు తెలియజేయడము ఏమనగా నా క్లయింట్ అయిన **శ్రీమతి పులి పుష్పలత,** భర్త : **బి.కృష్ణారెడ్డి,** మారుతి విల్లాస్, నన్నూరు గ్రామం, ఓర్వకల్లు మం, కర్నూలు జిల్లా నివాసము, గారు షెడ్యూలు ఆస్తిని తన తల్లి గారు అయిన **శ్రీమతి పి.రూతమ్మ** గారు వ్రాయించి ఇచ్చిన రిజిష్టరు వీలునామా డాక్యుమెంటు నెం: **135/2015** ద్వారా పొంది ఉన్నారు.

సదరు **శ్రీమతి రూతమ్మ** గారు షెడ్యూలు ఆస్తిని **యమ్.సాయిమురళీకృష్ణ** గారి ద్వారా విక్రయం పొంది రిజిష్టరు విక్రయ దస్తావేజు డాక్యుమెంట్ నెం. **5063/2007, తేదీ : 24-03-2007** పొంది ఉన్నారు. సదరు యమ్.సాయిమురళీ కృష్ణ గారు **పి.శివ కృష్ణయ్య** గారి ద్వారా కొనుగోలు చేసి విక్రయ దస్తావేజు డాక్యుమెంట్ నెం.**1138/1988, తేదీ : 17-03-1988**ను పొంది ఉన్నారు.

సదరు విక్రయ దస్తావేజు డాక్యుమెంట్ నెం.1138/1988 పోయినది. సదరు విషయం పోలీసు కంప్లైంట్ కూడా ఇవ్వడము జరిగినది. సదరు పోలీసువారు నాట్ ట్రేసబుల్ సర్టిఫికేట్ కూడా జారీ చేసి ఉన్నారు.

కావున పైన తెలిపిన విక్రయ దస్తావేజు డాక్యుమెంట్ నెం.**1138/1988** ఎవరికైనా దొరికిన యెడల క్రింది అడ్రస్‌కు కాని, పైన తెలిపిన నా క్లయింట్‌కు గాని అందచేయవలసినది.

షెడ్యూలు : కర్నూలు రిజిష్ట్రేషన్ డిస్ట్రిక్ట్, కర్నూలు సబ్ రిజిష్ట్రేషన్ డిస్ట్రిక్ట్, దిన్నెదేవరపాడు గ్రామ పంచాయితీలోని సర్వే నెం : 9,11,12/1లో శ్రీ కృష్ణదేవరాయ నగర్‌లో ఉన్న ప్లాటునెంబరు 57లో నిర్మించిన ఇంటికి చెక్కుబంది. **తూర్పు :** ప్లాట్ నెంబరు :62, **పడమర :** 60 అడుగుల కాలనీ రోడ్డు, **ఉత్తరం :** ప్లాట్ నెంబరు 56, **దక్షిణం :** ప్లాట్ నెంబరు 58.

ఏ.వి.సుబ్రహ్మణ్యం, బి.కామ్., బి.ఎల్., అడ్వకేట్, ఇంటి నెం: 49/1-45, యమ్.యస్.నగర్, కర్నూలు. ఫోన్ : 08518- 272087. సెల్ : 94402 94535.

సంక్షేమాన్ని సంక్షోభంలోకి నెట్టిన వైసీపీ

కర్నూలు(ఎడ్యుకేషన్), జనవరి 6: రాష్ట్రంలో సంక్షేమాన్ని సంక్షోభంలోకి వైసీపీ ప్రభుత్వం నెట్టిందని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, అధికార ప్రతినిధి ధరూర్ రామప్రకాష్ నగర అధ్యక్షుడు రాజ్‌కుమార్ అన్నారు. శనివారం నగరంలోని బీ.క్యాంపులోని బీసీ సంక్షేమ హాస్టళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ సంక్షేమ హాస్టళ్లలో కనీస వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ తనిఖీలో జావీద్‌బేగ్, హేమంత్ పవన్ కళ్యాణ్, సురేంద్ర ఉన్నారు.

చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయండి

నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్



మాట్లాడుతున్న మల్లెల రాజశేఖర్

ఓర్వకల్లు, జనవరి 6: 'రా..కదిలిరా..' కార్యక్రమంలో భాగంగా టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఈనెల 9న ఆళ్లగడ్డకు వస్తున్నారని, ఈ పర్యటనను నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని హుశేనాపురంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాలుగున్నరేళ్ల వైసీపీ అరాచక పాలనకు ప్రతి ఒక్కరూ స్వస్తి పలకాలన్నారు. రా.. కదిలిరా కార్యక్రమం ద్వారా ప్రజలను చైతన్యపరిచాలన్నారు. టీడీపీ సూపర్‌సిక్స్ పథకాలు అధికారంలోకి రాగా నే చంద్రబాబు అమలు చేస్తామన్నారు. వైసీపీ అధికారంలోకి రాగానే 34 శాతం స్థానిక సంస్థల రిజర్వేషన్లను 24 శాతానికి చేసిందన్నారు. బీసీ సాధికారయాత్ర చేపట్టడం దుర్మార్గమన్నారు. కరెంటు, బస్సు, డీజిల్, పెట్రోల్, నిత్యావసరాల ధరలు పెంచి జగన్ పేదల నడ్డివిరిచారన్నారు. చెత్తపై పన్ను వేసిన మొట్టమొదటి ముఖ్యమంత్రి జగనేనన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎస్.షాషావలి, రమణ, కేవీ మధు, బజారు పాల్గొన్నారు.

9 నుంచి వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

కర్నూలు(కలెక్టరేట్), జనవరి 6: జిల్లాలో ఈ నెల 9, 10, 11 తేదీల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాల్లో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి పాల్గొననున్న సందర్భంగా విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ జి.సృజన అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 9న మధ్యాహ్నం 3 గంట లకు కర్నూలు రూరల్ మండలం గార్గేయపురంలో, 10న ఉదయం నందవరం మండల కేంద్రంలో, మధ్యాహ్నం హొళగుంద మండలం గజేహల్లిలో, 11న తుగ్గలి మండలం పగిడిరాయి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాల్లో మంత్రి పాల్గొంటారని తెలిపారు. పౌరసరఫరాల శాఖ, వ్యవసాయ, వైద్య ఆరోగ్యశాఖలు, మహిళా శిశు సంక్షేమ శాఖ, బ్యాంకింగ్ రంగాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రదర్శిస్తూ స్టాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నాసరరెడ్డి, ఆర్డీవో హరిప్రసాద్, పంచాయతీరాజ్ ఎస్ఈ సుబ్రహ్మణ్యం, జిల్లా వ్యవసాయ శాఖాధికారి వరలక్ష్మి, డీఎంహెచ్‌వో డా. రామగిడ్డయ్య, హౌసింగ్ పీడీ సిద్ధలింగమూర్తి, ఐసీడీఎస్ పీడీ వెంకటలక్ష్మమ్మ పాల్గొన్నారు.

ప్రజాగ్రహాన్ని తట్టుకోలేక

బయటికి వస్తున్న వైసీపీ ఎమ్మెల్యేలు

మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత



కల్లూరు, జనవరి 6: రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వంపై పెరుగుతున్న ప్రజాగ్రహానికి తట్టుకోలేక ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు వైసీపీకి స్వస్తి పలుకుతున్నారని పాణ్యం టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత ఆరోపించారు. బీసీలపై వైసీపీ ప్రభుత్వ ఆగడాలను ఖండిస్తూ శనివారం తన స్వగృహంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరు చరిత మాట్లాడుతూ సైకో పాలన నుంచి రాష్ట్రాన్ని రక్షించేందుకు బీసీలు ముందుకు రావాలన్నారు. బీసీలు బలహీనులు కాదు బలవంతులనే నినాదమే తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం అన్నారు. జగన్ రెడ్డి అవినీతి ప్రభుత్వానికి స్వస్తిపలికే సమయం ఆసన్నమైందన్నారు.

ఇంకుడు గుంతలను తవ్వుకోవాలి

సి.బెళగల్, జనవరి 6: ఇంకుడు గుంతలను తవ్వుకునేందుకు రైతులు ముందుకు రావాలని ఏపీవో లక్ష్మన్న సూచించారు. శనివారం మండలంలోని మారందొడ్డి, బ్యాళోళి, బురాన్‌దొడ్డి గ్రామాలలో చేపట్టి వంక పూడికతీత పనుల్లో భాగంగా ఉపాధి కూలీలతో ఆయన మాట్లాడారు. జాబు కార్డు ఉన్నవారు మాత్రమే ఉపాధి పనికి హాజరు కావాలన్నారు.

కోల్స్ కళాశాల విద్యార్థి ప్రతిభ

కర్నూలు(స్పోర్ట్స్), జనవరి 6: కోల్స్ కళాశాల విద్యార్థి వినోద్ అథ్లెటిక్స్‌లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాలు సాధించి ప్రతిభ చాటాడు. శనివారం డీవీఈవో కార్యాలయంలో జమీర్‌బాషా, కోల్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఝాన్సీ విద్యార్థిని అభినందించారు. కార్యక్రమంలో సైమన్‌రాజు, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి పద్మావతి, జయకుమార్ పాల్గొన్నారు.

క్రీడాకారుడికి అభినందన



సాయితేజను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

కర్నూలు (స్పోర్ట్స్), జనవరి 6: ఈనెల 7వ తేదీ నుంచి 16 వరకు జరిగే జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఉస్మానియా కళాశాల విద్యార్థి పి.సాయి తేజ ఎంపిక య్యారు. శనివారం కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ సమీయుద్దీన్ ముజ్జామిల్ క్రీడాకారుడిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ విశ్వవిద్యాలయంలో క్రికెట్ సెలక్షన్లు ఈ నెల 3న ఆదోని ఆర్ట్స్ కళాశాలలో జరిగాయి. అందులో ప్రతిభ కనబరిచి ఆర్ యూ టీమ్ నుంచి తమ కళాశాల విద్యార్థి పి.సాయితేజ ఎంపిక కావడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్.రఫీక్ అహ్మద్, పట్టాభి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన



కార్పొరేషన్ ఎదుట అర్ధనగ్న ప్రదర్శన చేస్తున్న కార్మికులు

కర్నూలు(న్యూసిటీ), జనవరి 6: తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె శనివారానికి నాలుగో రోజుకి చేరింది. కార్పొరేషన్ ఎదుట కార్మికులు అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప మాట్లాడుతూ ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు, టైంస్కేల్ వర్కర్స్‌ని పర్మనెంట్ చేయాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే కార్మికులతో చర్చలు జరిపి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులగం మద్దిలేటి, ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్, ఏసన్న, నాగేంద్ర, అయ్యన్న పాల్గొన్నారు.

గూడూరు: గూడూరులో మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె 12వ రోజుకు చేరుకుంది. శనివారం వంట వార్పు నిర్వహించి నిరసన తెలిపారు. వీరికి ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే ప్రభాకర్, సీఐటీయూ డివిజన్ కార్యదర్శి జె మోహన్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి అనేక దఫాలుగా విన్నవించుకున్నా పట్టించుకోలేదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు శాంతన్న, మనోహరమ్మ, లక్ష్మీదేవి, సూర్యశేఖర్, గోపాల్ పాల్గొన్నారు.

కార్మిక సంక్షేమ బోర్డుకు సెస్ చెల్లించాలి

కర్నూలు(కలెక్టరేట్), జనవరి 6: ప్రభుత్వ, ప్రైవేటు భవనాలు, ఇతర నిర్మాణాలు చేపట్టే వారి నుంచి సక్రమంగా సెస్సును వసూలు చేసి కార్మిక సంక్షేమ బోర్డుకు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.మధుసూదన్‌రావు అధికారులను సూచించారు. శనివారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో భవన నిర్మాణాలకు సంబంధించి కార్మిక శాఖకు సెస్సు చెల్లింపులపై జిల్లా కార్మిక శాఖ కమిషనర్ కె. వెంకటేశ్వర్లుతో కలిసి ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు భవనాలు, ఇతర నిర్మాణ పనులను చేపట్టే యజమానుల నుంచి సెస్సును ఒక్క పర్సెంట్ వసూలు చేసి ఆన్‌లైన్ ద్వారా గానీ, చలానా రూపంలో గానీ భవన కార్మికుల సంక్షేమ బోర్డుకు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖ అధికారులను సూచించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో నాసరరెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఈ సుబ్రహ్మణ్యం, పారిశ్రామిక శాఖ నగర పాలక సంస్థ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల నిరసన



ప్రభుత్వ నోటీసులను దహనం చేసి నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

గూడూరు జనవరి 6: గూడూరులో అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె శనివారానికి 26వ రోజుకు చేరుకుంది. సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీల సమ్మెకు ఆటో వర్కర్స్ యూనియన్ మద్దతు తెలిపారు. ఈసందర్భంగా ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే ప్రభాకర్, సీఐటీయూ డివిజన్ కార్యదర్శి జె మోహన్ మాట్లాడుతూ చట్టాలు ఎన్ని ప్రయోగించిన అంగన్‌వాడీలు భయపడరని అన్నారు. అనంతరం ప్రభుత్వం ఇచ్చిన నోటీసులను దహనం చేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు అరుణ, ఇందుమతి, మద్దమ్మ, అనంతమ్మ, రత్నమ్మ, మమేశ్వరి పాల్గొన్నారు.

నూతన దుకాణాల కేటాయింపు



దుకాణాలను లాటరీ ద్వారా కేటాయిస్తున్న అడిషనల్ కమిషనర్

కర్నూలు(న్యూసిటీ), జనవరి 6: నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో కొండారెడ్డి బురుజు వద్ద నూతనంగా నిర్మించిన దుకాణాలకు శనివారం లాటరీ నిర్వహించారు. కార్పొరేషన్‌లోని పాతకౌన్సిల్ హాలులో అడిషనల్ కమిషనర్ పీవీ రామలింగేశ్వర్ లాటరీ ద్వారా దుకాణాలను కేటాయించారు. 12 దుకాణాలకు 41 మంది దరఖాస్తు చేసుకున్నారు. చాట్‌బండార్, పిజ్జా, ఐస్‌పార్లర్, కాఫీ, బిరియానీ, వెజిటేబుల్ స్నాక్స్, జ్యూస్ సెంటర్, ఆప్కో చేనేత వస్త్రాలయం, మత్స్య దుకణాలను కేటాయించారు. ఈ సందర్భంగా రామలింగేశ్వర్ మాట్లాడుతూ ఒక్క సంవత్సరం కాలపరిమితి ఉండే ఒక్కో దుకాణానికి నెలకు రూ.8వేల అద్దెతోపాటు గుడ్‌విల్ రూ.లక్ష చెల్లించాలన్నారు. కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, రెవెన్యూ ఆఫీసర్ జునైద్, సూపరింటెండెంట్ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం'

కర్నూలు(కల్చరల్), జనవరి 6: కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నగరూరు రాఘవేంద్ర అన్నారు. శనివారం నగరంలోని 44, 45 వార్డులైన మమతానగర్, లేబర్ కాలనీలలో బీజేపీ పతాకాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేద వర్గాలకు ప్రకటించిన అనేక పథకాలకు రాష్ట్రంలో ప్రచారం లేక అవి నిరుపయోగంగా మారుతున్నాయని అన్నారు. అయోధ్యలో ఈనెల 22న బాలరాముని విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా పవిత్ర అక్షింతలను నగరంలోని 33 వార్డుల్లో పంపిణీ చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో విశ్రాంత నీటిపారుదల శాఖ ఎస్ఈ సుధాకర్‌రెడ్డి, విశ్రాంత ఈఈ శంకర్‌రెడ్డి, బీజేపీ నాయకులు శ్రీరాములు, భగత్, రామాంజినేయులు, ఈరన్న పాల్గొన్నారు.

వైభవంగా స్వామి అమ్మవార్ల కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

గూడూరు జనవరి 6: గూడూరులోని తిమ్మగురుడు స్వామి దేవస్థానం ఆవరణలో శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్ల కలాణ్యం శనివారం వైభవంగా జరిగింది. భక్తులు పాల్గొన్ని కల్యాణ్యాన్ని తిలకించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ కల్పించాలి



పోస్టర్లను విడుదల చేస్తున్న నాయకులు

ఓర్వకల్లు, జనవరి 6: వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర వాల్మీకి యువసేన అధ్యక్షుడు వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని కన్నమడకల, మీదివేముల, బ్రాహ్మణపల్లె, తిప్పాయపల్లె, శకునాల గ్రామాల్లో వాల్మీకి యువగర్జన పోస్టర్లను విడు దల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 20న కర్నూలు నగరంలో చేపట్టే చలో వాల్మీకి యువగర్జనను జయప్రదం చేయాలని వాల్మీకులకు పిలుపునిచ్చారు. ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరణ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని విమర్శించారు. కార్యక్రమంలో వాల్మీకి యువసేన నంద్యాల జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, ఉపాధ్యక్షుడు శేషు, నాయకులు రామనా యుడు, మనోహర్, శివకృష్ణ పాల్గొన్నారు.

4న చలో విజయవాడ



పోస్టర్‌ను విడుదల చేస్తున్న కేజీ గోవిందరెడ్డి

కర్నూలు(హాస్పిటల్), జనవరి 6: ఫిబ్రవరి 4న నిర్వహించే గ్రామీణ వైద్యుల మహాసభ చలో విజయవాడకు ఆర్ఎంపీ, పీఎంపీలు తరలిరా వాలని గ్రామీణ వైద్యుల పోరాట సభ గౌరవాధ్యక్షుడు డాక్టర్ కేజీ గోవిం దరెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు కర్నూలు బుధవారపేట పద్మచంద్ర నర్సింగ్ కళాశాల ఆడిటోరియంలో సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యుల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా గోవిందరెడ్డి పాల్గొని చలో విజయవాడ పోస్టర్‌ను ఆవిష్కరించారు. గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తెలకపల్లి రాధాకృష్ణయ్య, ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నంద్యాల జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరెడ్డి, రాష్ట్ర నాయకులు ఉస్మాన్, దస్తగిరి, ఇల్లూరు నరసింహ, రఘు నాథరెడ్డి, నాగేశ్వరరావు, సురేష్ పాల్గొన్నారు.

హ్యాండ్ బాల్ పోటీల్లో రాణించాలి

కర్నూలు(స్పోర్ట్స్), జనవరి 6: రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో బాలికలు రాణించాలని జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.రామాంజినేయులు అన్నారు. శనివారం స్థానిక బీ క్యాంపు క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి జూనియర్ బాలికల ఎంపిక కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో హ్యాండ్‌బాల్ క్రీడను బలోపేతానికి కృషి చేస్తామన్నారు. ఈనెల 12, 13 తేదీల్లో రాజంపేటలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో బాలికలు పాల్గొంటారని హ్యాండ్‌బాల్ అసోసియేషన్ సభ్యులు నాగ శ్రీనివాసులు తెలిపారు. మాజీ కార్పొరేటర్ గద్దం రామకృష్ణ, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జంక్ ఫుడ్స్‌కు దూరంగా ఉండాలి

కర్నూలు(హాస్పిటల్), జనవరి 6: విద్యార్థులు జంక్ ఫుడ్స్‌కు దూరంగా ఉండాలని రాష్ట్రీల బాలస్వాస్థ్య జిల్లా అధికారి ఐ.హేమలత అన్నారు. శనివారం కర్నూలు నగర పాలక ప్రాథమిక పాఠశాల ఫోర్ట్-15ను ఆమె సందర్శించారు. అనంతరం విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. విద్యార్థులు భోజనం తినే ముందు, మరుగుదొడ్లకు వెళ్లిన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం అంబికా, ప్రోజెక్టనిస్టు ఖలీల్ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతి ప్రదానం



బహుమతి ప్రదానం చేస్తున్న హెచ్ఎం

కోడుమూరు(రూరల్), జనవరి 6: మండలంలోని అమడగుంట్ల ఉన్నత పాఠశాలలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టం 1994పై విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 8, 9, 10వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. వరుసగా విద్యార్థులు మంజు, రాజేశ్వరి, తులసి విజేతలుగా నిలిచారు. వీరికి భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు చంద్రమోహన్ బహుమతులను హెచ్ఎం అనంతయ్య చేతులమీదుగా అందజేశారు. ఉపాధ్యాయులు నాగమణి కుమార్, జగన్‌మోహన్, రవికుమార్, మురళీకృష్ణ పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులకు సీట్లు కేటాయించాలి

టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు

కర్నూలు(అర్బన్), జనవరి: రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు ఆర్యవైశ్యులకు 2 ఎంపీ, 7 ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు చంద్రబాబు నాయుడిని కోరారు. శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్‌రెడ్డి పాలనలో అన్ని విధాలుగా నష్టపోయిన ఆర్యవైశ్యులందరూ చంద్రబాబు నాయకత్వంలో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. జగన్ రెడ్డి పాలనలో అన్ని విధాలుగా నష్టపోయిన ఆర్యవైశ్యులందరికి చంద్రబాబు నాయకత్వంలో పని చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

పారా లీగల్ వలంటీర్లకు న్యాయ అవగాహన సదస్సు

కర్నూలు(లీగల్), జనవరి 6: స్థానిక న్యాయ సేవాసదన్ భవన్‌లో పారా లీగల్ వలంటీర్లకు శనివారం న్యాయ అవగాహన సదస్సు జరిగింది. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీహెచ్ వెంకట నాగ శ్రీనివాసరావు మాట్లాడుతూ పారా లీగల్ వలంటీర్లు వివిధ చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. హిందూ మ్యారేజ్ యాక్ట్, డైవర్స్, మెయింటెనెన్స్, గృహహింస చట్టాలపై వారికి ఆయన అవగాహక కల్పించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ డిఫెన్స్ లీగల్ ఎయిర్ కౌన్సిల్ మనోహర్ పాల్గొన్నారు.

నేడు సంపూర్ణ భగవద్గీత పారాయణం



మాట్లాడుతున్న డీవీ రమణ

కర్నూలు(కల్చరల్), జనవరి 6: నగరంలోని గీతా ప్రచార సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 8.30 గంటల నుంచి సంపూర్ణ భగవద్గీత పారాయణం నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు డీవీ రమణ తెలిపారు. శనివారం నగర శివారు గోదా గోకులం క్షేత్రంలో ఏర్పాటు చేసిన ధార్మిక సంస్థ ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గీతా ప్రచార సంఘం ఆధ్వర్యంలో విభిన్న ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా భగవద్గీత పారాయణ యజ్ఞం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నగరంలో భగవద్గీతను నేర్చుకోవాలనే అభిలాష గల ఔత్సాహికులు, గీతా ప్రచారకులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన తెలిపారు.

అరాచక వైసీపీ పాలనకు స్వస్తి పలకాలి

మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు



ఆదోని, జనవరి 6: నాలుగున్నరేళ్ల వైసీపీ అరాచక పాలనకు స్వస్తి పలకాలని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు పిలుపునిచ్చారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అవినీతి అరాచక పాలనను తుదముట్టించడం మనందరి బాధ్యత అన్నారు. సైకో జగన్ కులాల పేరుతో ప్రజలను విడగొట్టి మళ్లీ కుర్చీ ఎక్కాలని చూస్తున్నాడన్నారు. వైసీపీ పాలనలో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు దగా పడ్డారని, ప్రభుత్వ, ప్రైవేటు భూములు అనే తేడా లేకుండా పిల్ల సైకోలు కబ్జాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో గాడితప్పిన లా అండ్ ఆర్డర్‌ను తిరిగి క్రమబద్ధం చేయాలంటే చంద్రబాబు సీఎం కావాలని అన్నారు. ఆనాడు ఎన్టీఆర్ తెలుగుదేశం పిలుస్తోందిరా.. కదలిరా అంటూ ఇచ్చిన నినాదంతోనే ఈనెల 29 వరకు మొత్తం 22 పార్లమెంట్ స్థానాల్లో చంద్రబాబు బహిరంగ సభలు నిర్వహించనున్నారన్నారు. వైకాపా పాలనలో బీసీలకు జరిగిన అన్యాయంపై వారిలో చైతన్యం కల్పించి బీసీలు బలహీనులు కాదని, బలవంతులు అనే చెప్పడమే టీడీపీ సిద్ధాంతమన్నారు. బీసీలు, మైనార్టీలకు ఇచ్చిన అసైన్డ్ భూముల ను స్థానిక వైసీపీ రాజకీయ నాయకులు ఆక్రమిస్తున్నారని ఆరోపించారు. వక్ఫ్ బోర్డుకు చెందిన 30వేల ఎకరాల భూమిని కబ్జా చేశారని, కబ్జా చేసిన భూమి విలువ దాదాపు రూ.40 వేలు నుంచి రూ.50వేలు కోట్లు ఉంటుందన్నారు. జగన్ రాబోయే ఎన్నికల్లో గెలిచే అవకాశం కూడా లేదని జోస్యం చెప్పారు.

నిరుద్యోగులను మోసగించిన సీఎం

మంత్రాలయం, జనవరి 6: ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి నిరుద్యోగులను మోసగించారని తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు పన్నగ నాగేశ స్వామి ఆరోపించారు. శనివారం మంత్రాలయం పంకజ అతిథి గృహంలో తెలుగు యువత విలేకరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించకుండా డ్రగ్స్‌కు బానిసలుగా చేశారని ఆరోపించారు. జాబ్ క్యాలెండర్ జనవరిలో విడుదల చేస్తామని చెప్పారని, ఇంతవరకు చేయలేదని అన్నారు. జాబ్ క్యాలెండర్‌పై విషయంపై సోమవారం కలెక్టర్‌కు వినతి పత్రం, బుధవారం ఆయా పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదులు, 12న శుక్రవారం వివేకానందుని జయంతిని పురస్కరించుకుని జాతీయ యువజన దినోత్సవం మంత్రాలయంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని తెలిపారు. సమావేశంలో తెలుగు యువత జిల్లా నాయకులు విజయరామిరెడ్డి, పైబావి సాయికుమార్ రెడ్డి, ఎంపీటీసీ మేకల వెంకటేశ్, ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి యేబు, వడ్డెప్పగారి నరసింహులు, ఎల్లప్ప, శివ, అండే హనుమంతు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రానున్నది టీడీపీ ప్రభుత్వమే: వైకుంఠం

ఆలూరు, జనవరి 6: రానున్నది టీడీపీ ప్రభుత్వమేనని పార్టీ ఆలూరు మాజీ ఇన్‌చార్జి వైకుంఠం శివప్రసాద్, జ్యోతి దంపతులు అన్నారు. శనివారం ఆయన ఎండీ భవన్‌లో మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాలకు వైసీపీ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీలు, మున్సిపల్ కార్మికులు, సమగ్ర శిక్ష ఉద్యోగులు రోడ్లు ఎక్కి ఆందోళనలు చేస్తున్న చీమకుట్టినట్టు అయిన లేదన్నారు. పైగా ఉద్యోగులను బెదిరింపు చర్యలకు పాల్పడుతూ వారిపై ఎస్మా ప్రయోగించడం సరికాదన్నారు.

'తాగునీటి సమస్య పరిష్కారంపై దృష్టి సారించండి'

మంత్రాలయం, జనవరి 6: మండలంలో రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్య కోసం ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని ఎంపీపీ గిరిజమ్మ సూచించారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గిరిజమ్మ అధ్యక్షతన ఎంపీడీవో మణిమంజరి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సీవీ విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో సర్పంచులు తెల్లబండ్ల భీమయ్య, ముకురన్న, వీరారెడ్డి, వైస్ ఎంపీపీ రాఘవేంద్ర, డిప్యూటీ తహసీల్దార్ రాఘవేంద్ర, ఎంపీటీసీ నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థిక సాయం

మంత్రాలయం, జనవరి 6: మండలంలోని సుంకేశ్వరి గ్రామంలో గత నాలుగు రోజుల క్రితం ఈడిగ గోపాల్ గౌడు చెందిన కిరాణ దుకాణం విద్యుత్ షాట్‌సర్క్యూట్‌కు గురై రూ.లక్షల్లో దుకాణ సరుకులు కాలి బూడిదైన విషయం తెలిసిందే. శనివారం సింగిల్ విండో అధ్యక్షుడు ప్రదీప్ రెడ్డి, సర్పంచ్ ముకురన్న ఆధ్వర్యంలో రూ.25వేల నగదును బాధిత కుటుంబానికి అందజేశారు. లక్ష్మీనారాయణ రెడ్డి ఉన్నారు.

● రచ్చుమర్రి ఏపీ మోడల్ స్కూల్‌లో ఇంటర్ సెకండియర్ చదువుతున్న బషీర్ అనే విద్యార్థి రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. బషీర్ జాతీయ క్రీడల్లో పాల్గొనేందుకు రూ.10వేలు ఆర్థిక సాయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి అంద జేశారు. మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్య, సర్వేయర్ తిమ్మేష్ పాల్గొన్నారు.

జిల్లాలో బీజేపీ బలపడుతోంది

ఆదోని టౌన్, జనవరి 6: జిల్లాలో బీజేపీ బలం పెరుగుతోందని పార్టీ జిల్లా అధ్యక్షుడు కునిగిరి నీలకంఠ అన్నారు. శనివారం పార్టీ నూతన కార్యాలయ ప్రాంగణంలో ఇటీవల పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన ఓ ప్రైవేటు నర్సింగ్ హోమ్ ఎండీ రమేష్ యాదవ్‌ను సన్మానించి, పార్టీ సభ్యత్వాన్ని అందజేశారు. బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ శ్రీరాములు, పట్టణ అధ్యక్షుడు జిందే సాయికుమార్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మలేకర్ శ్రీనివాస్, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకుడు మునిస్వామి పాల్గొన్నారు.

అంగన్‌వాడీలపై ఎస్మా ప్రయోగం సరికాదు

పెద్దకడుబూరు, జనవరి 6: సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలపై ప్రభుత్వం ఎస్మా ప్రయోగించటం సరికాదని ఫోరం ఫర్ ఆర్టీఐ జిల్లా అధ్యక్షుడు ఎల్లప్ప శనివారం ఓ ప్రకటనలో అన్నారు. ఇది ప్రభుత్వం చేతకాని తనానికి నిదర్శనమన్నారు. అంగన్‌వాడీలతో చర్చలు జరిపి న్యాయం చేయాలని కోరారు.

ఆదోని టౌన్: అంగన్‌వాడీలపై ఎస్మా ప్రయోగం సరి కాదని బీజేపీ మాజీ ఎమ్మెల్యే, అన్య భాష రాష్ట్ర కన్వీనర్ ప్రకాష్ జైన్ విమర్శించారు. శనివారం ఆయన మాట్లాడుతూ తమ హక్కుల సాధన కోసం అంగన్‌వాడీలు గత కొన్ని రోజులుగా తమ నిరసన వ్యక్తం చేస్తున్నా, ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోవడం దారుణమన్నారు.

సీఐల బాధ్యతల స్వీకరణ

ఆదోని, జనవరి 6: ఆదోని టూటౌన్ సీఐగా గోపి శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ శ్రీనివాస్ నాయక్‌ను వీఆర్‌కు పంపడంతో ఆ స్థానంలో వీఆర్‌లో ఉన్న గోపిని నియమించారు. ఈ సందర్భంగా డీఎస్పీ శివనారాయణ స్వామిని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పోలీస్ స్టేషన్‌కు వెళ్లి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మండలంలో అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. అలాగే ఆదోని ట్రాఫిక్ సీఐగా మంజునాథ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ వాహనాలు పార్కింగ్ స్థలాల్లోనే నిలిపే విధంగా చూస్తామన్నారు.

బెల్లం ఊట ధ్వంసం

తుగ్గలి, జనవరి 6: నాటుసారా తయారీ కేంద్రాలపై తుగ్గలి ఎస్ఐ మల్లికార్జున తన బృందంతో దాడులు నిర్వహించి బెల్లం ఊటను ధ్వంసం చేసి నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. శనివారం రాంపల్లి కొండల్లో తయారు చేస్తున్న నాటుసారా స్థావరాలపై తుగ్గలి పోలీసులు దాడులు చేసి 2వేల లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి, 20 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని సారావిక్రేతను అరెస్టు చేశారు.

వ్యక్తి అరెస్టు

ఆదోని రూరల్, జనవరి 6: ఆదోని మండలం సాదాపురం వంకలో కర్ణాటక మద్యం తరలిస్తున్న వ్యక్తిని తాలుకా పోలీసులు అరెస్టు చేశారు. శనివారం గ్రామానికి చెందిన రామాంజనేయులు ద్విచక్ర వాహనంలో కర్ణాటక మద్యం తరలిస్తుండగా అదుపులో తీసుకొని అతని వద్ద నుంచి 150 కర్ణాటక మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ఎర్రిస్వామి ఈ మేరకు కేసు నమోదు చేశామన్నారు.

మున్సిపల్ కార్యాలయం ముట్టడి

ఎమ్మిగనూరు టౌన్, జనవరి 6: మున్సిపల్ కార్యాలయం ముట్టడి ఉద్రిక్తగా మారింది. సమస్యల పరిష్కారం కోసం కార్మికులు చేపట్టిన సమ్మె శనివారానికి 12వ రోజుకు చేరుకుంది. దీంతో కార్మికులు సమ్మె శిబిరం నుంచి సీఐటీయూ, ఏఐటీయూసీ, ఏఎఫ్‌టీయూ సంఘాల ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. కమిషనర్ చాంబర్‌ను ముట్టడించి ప్రభుత్వానికి, అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో పోలీసులు మున్సిపల్ కార్యాలయానికి చేరుకొని ఆందోళనకారులను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు, పోలీసులకు మధ్య పెనుగులాట జరిగింది. దీంతో కొద్దిసేపు అక్కడ ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది. పోలీసులు కార్మిక సంఘాల నాయకులను అదుపులోకి తీసుకొని పోలీసు స్టేషన్‌కు తరలించారు. అనంతరం కార్మికులు శిబిరానికి చేరుకొని సమ్మెను యథావిధిగా కొనసాగించారు. కార్మిక సంఘాల నాయకులు రంగన్న, రాముడు, ప్రసాద్‌లు మాట్లాడుతూ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే పోలీసులు అరెస్టు చేయటం దారుణమన్నారు. సమ్యలను పరిష్కరించేంతవరకు ఆందోళన విరమించేది లేదన్నారు. కార్యక్రమంలో నాయకులు తిమ్మగురుడు, విజేంద్ర, వీరేష్, నాగప్ప, అల్లాబకాష్, ఈరన్న, ప్రతాప్,వారీష్, పీడీఎస్‌యు జిల్లా కార్యదర్శి మహేంద్ర బాబులు పాల్గొన్నారు.



ఆందోళనకారులను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

కార్మికులపై నిరంకుశ ధోరణి సరికాదు

ఆదోని టౌన్: కాంట్రాక్టు కార్మికులపై ప్రభుత్వం నిరంకుశ ధోరణి సరికాదని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు అజయ్ బాబు అన్నారు. శనివారం పట్టణంలోని బీమాస్ చౌరస్తాలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులు ఒంటి కాలిపై నిలబడి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల కనీస వేతనాల కోసం ఇచ్చిన హామీల అమలు కోసం సమ్మెబాట పట్టి ఆందోళనలు చేపడుతుంటే, ప్రభుత్వం ఏమాత్రం స్పందించకపోవడం దారుణమన్నారు. మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఓబీ నాగరాజు, ఏఐటీయూసీ పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకన్న, జిల్లా సమితి సభ్యుడు కల్లుబావి రాజు, వర్కర్స్ యూనియన్ నాయకులు జయరాజు, లక్ష్మన్న, జాన్ బాబు, అంజలి పాల్గొన్నారు.

పేదల కాలనీలంటే అంత చులకనా?

▸▸ అధికారులు, ప్రజాప్రతినిధులపై సీపీఐ నేతల ధ్వజం

పత్తికొండ టౌన్, జనవరి 6: 20 ఏళ్లుగా గుడిసెలు వేసుకుని నివాసముంటున్న పేదల కాలనీలపై ఇంత నిర్లక్ష్యం ఏమిటని సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గిడ్డయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక సీఆర్ భవన్ నుంచి పట్టణంలోని వీజే నగర్, పార్వతికొండ కాలనీ, నల్లగుట్ట తదితర కాలనీలకు చెందిన నిరుపేదలు తమ కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడించి నిరసన తెలిపారు. ప్రధనా కార్యాలయానికి తలుపులు వేసి నిరసన వ్యక్తం చేయడంతో పోలీసులకు, ఆందోళనకారులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుని ఉద్రిక్త పరస్థితి నెలకొంది. అనంతరం జరిగిన ఆందోళన కార్యక్రమానికి సీపీఐ పట్టన ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గిడ్డయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నబీరసూల్, రాజా సాహేబ్ మాట్లాడుతూ జానెడు స్థలం లేని నిరుపేదల కోసం గత 20 ఏళ్ల క్రితం సీపీఐ ఆధ్వర్యంలో భూపోరాటాలు నిర్వహించి పేదలకు స్థలాలు ఇచ్చామన్నారు. ఆ స్థలాల్లో పేదలు గుడిసెలు వేసుకొని జీవనం



అధికారులకు వినతి పత్రం ఇస్తున్న సీపీఐ నాయకులు

సాగిస్తున్నారన్నారు. ఎన్నో ఏళ్లుగా మౌలిక సదుపాయాలకు నోచుకోని ఆ పేదల కాలనీల పట్ల అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధులు కన్నెత్తి చూడకపోవడం విచారకరమన్నారు. అనంతరం రెవెన్యూ అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ ప్రజా సంఘాల నాయకులు సురేంద్ర కుమార్, గురుదాస్, రంగన్న, నెట్టికంటయ్య, పెద్దయ్య, హనుమేష్, అల్తాఫ్, గుండుబాషా పాల్గొన్నారు.

బీసీలకు రాజ్యాధికారం ఇచ్చింది టీడీపీనే : కేఈ శ్యాంబాబు

పత్తికొండ, జనవరి 6: బీసీలకు రాజ్యాధికారం ఇచ్చి వారి అభివృద్ధికి పాటుపడింది టీడీపీనేనని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేఈ శ్యాంబాబు అన్నాడు. పత్తికొండ టీడీపీ కార్యాయలంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో మహిళల మాన ప్రాణాలకు రక్షణకరువైందని లాఅండ్ ఆర్డర్ దెబ్బతిన్నాయన్నారు. ప్రభుత్వ, ప్రయివేటు భూములు అన్నతేడా లేకుండా వైసీపీ నాయకులు భూకబ్జాలకు తెగబడుతున్నారన్నారు. జగన్ కల్లబొల్లి మాటలు విని బీసీ, ఎస్సీ, ఎస్టీలు దగా పడ్డారని, రాష్ట్రవ్యాప్తంగా 52 శాతం మైనారీల్టు, బీసీలు నిర్లక్ష్యానికి గురువుతున్నారని పేర్కొన్నారు. వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని స్పష్టం చేశారు. టీడీపీ నాయకులు ప్రమోద్‌కుమార్‌రెడ్డి, కడవల సుధాకర్, జూటూరు ఈశ్వరప్ప, వాకిటి శ్రీను, పెద్దహుల్తి తిప్పన్నలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

మద్దికెర: వైసీపీ అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని, మరో మూడు నెలల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని తాలుకా టీడీపీ ఇన్‌చార్జి కేఈ శ్యాంబాబు అన్నారు. శనివారం మండలంలోని ఎం.అగ్రహారం గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని అన్నారు. సీఎం జగన్ ప్రజా సమస్యలను పట్టించుకోకుండా తాడేపల్లి ప్యాలెస్ నుంచి బయటకు రావడం లేదని విమర్శించారు. తమ న్యాయమైన డిమాండ్ల కోసం సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ వర్కర్లపై ఎస్మా ఉపయోగిస్తామని చెప్పడం సిగ్గు చేటన్నారు.



ఎం.అగ్రహారంలో మాట్లాడుతున్న కేఈ శ్యాంబాబు

పోరాటాన్ని అణచివేయడానికి జీవో.2ను విడుదల చేయడం సిగ్గు చేటన్నారు. మాజీ జడ్పీటీసీ సభ్యులు పి.పురుషోత్తం చౌదరి, మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు మూలింటి రాముా యాదవ్, టైలర్ హరి, మూలింటి రంగస్వామి తదితరులు ఉన్నారు.

ప్యాపిలి: వచ్చేది టీడీపీ ప్రభుత్వమేనని ఆ పార్టీ పత్తికొండ ఇన్‌చార్జి కేఈ శ్యాంబాబు అన్నారు. ఇటీవల మృతి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు వెంకటేశ్వర్లు కుటుంబాన్ని ఆయన శనివారం కలచట్ల గ్రామంలో పరామర్శించారు. ఆయన కుటుంబానికి పార్టీ అన్నివిధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం కేఈ శ్యాంబాబు మాట్లాడుతూ చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ప్రసాద్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఎర్రకోట యువకులు టీడీపీలో చేరిక



టీడీపీలో చేరిన ఎర్రకోట గ్రామ యువకులతో మాజీ ఎమ్మెల్యే బీవీ

ఎమ్మిగనూరు, జనవరి 6: ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి సొంత గ్రామం ఎర్రకోటకు చెందిన కొంతమంది యువకులు శనివారం తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వివిధ సామాజిక వర్గాలకు చెందిన తటస్థ యువకులు ఈడిగ నరసింహులు, శ్రీరాములు, శ్రీనివాసులు, బాలు, రాజు, హరికృష్ణ, శివ, నరసింహులు, రవి, బాలులతోపాటు మరి కొంతమంది యువకులు ఎమ్మిగనూరులో మాజీ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వీరికి టీడీపీ కండువా కప్పి పార్టీకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఈ రానున్న రోజుల్లో ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు టీడీపీ గుర్తుపై బటన్ నొక్కి గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. పార్టీలో చేరిన వారు చంద్రబాబును సీఎం చేయటమే లక్ష్యంగా పని చేయాలని కోరారు. అలాగే నందవరం మండలం హాలహర్వి గ్రామానికి చెందిన తటస్థ మైనార్టీ సోదరులు ఖాజా, బకాష్, రసూల్, చాకలి నరసప్ప, డా.బాషా, పెద్ద మాబు, చిన్న మాబు, మునాఫ్, చాంద్‌బాషా, ఖాశిం వలి, గని, గౌస్, జబ్బార్, మహ్మద్, హరికృష్ణలు మాజీ ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మిగనూరు మండల టీడీపీ అధ్యక్షుడు పార్లపల్లి మల్లికార్జున, సురేష్ చౌదరి, జగదీష్, నందవరం నాయకులు రైస్‌మిల్లు నారాయణరెడ్డి, కాశీం వలి, జబ్బార్, దీవీదు, ధర్మాపురం గోపాల్ పాల్గొన్నారు.

మూడుసార్లు గెలిచి ఏం చేశారు?

ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిపై టీడీపీ ఇన్‌చార్జి తిక్కారెడ్డి ఆగ్రహం



గవిగట్టులో మాట్లాడుతున్న తిక్కారెడ్డి

పెద్దకడుబూరు , జనవరి 6: మంత్రాలయం నియోజకవర్గం నుంచి మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు ఏమి చేశారని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిపై మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం గవిగట్టుగ్రామంలో 'బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. తిక్కారెడ్డి మాట్లాడుతూ అక్రమ ఇసుక వ్యాపారం, పంచాయితీలు, భూ దందాలు, అక్రమ మద్యం వ్యాపారం చేస్తు సంపాదించుకున్నారే తప్ప నియోజకవర్గ ప్రజలకు చేసిందేమీ లేదని ఘాటుగా విమర్శించారు. పైగా ఇసుక వ్యాపారం కారణంగా నియోజకవర్గంలోని రోడ్లన్నీ ధ్వంసమయ్యాయని ఆరోపించారు. తెలుగు రైతు అధికార ప్రతినిధి రమాకాంత్ రెడ్డి, మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న, నాయకులు బసయ్య, నర్సిరెడ్డి, బంగారయ్య, ఈరన్న, వీరేష్ గౌడ్, వీసేవా ఆంజనేయులు, దశరత రాముడు, సత్యన్న పాల్గొన్నారు.

సైన్స్ లేనిదే.. మానవుని మనుగడ లేదు

మద్దికెర, జనవరి 6: ప్రస్తుతం దొంగ బాబాలు చేసే కనికట్టు విన్యాసాలకు కొంత మంది ఆకర్షితులవుతున్నారని, సైన్సు లేనిదే మానవుని మనుగడ లేదని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్ యాదవ్ అన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఇంద్రజాల ప్రదర్శన నిర్వహించారు. జన విజ్ఞాన వేదిక సభ్యులు ఎస్.లక్ష్మీప్రసాద్ యాదవ్ ప్రదర్శించిన ఇంద్రజాల ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. గాజుపెంకులపై నడవడం, గొంతు నుంచి ఆత్మలింగాలు తీయడం వంటి ప్రదర్శనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దెయ్యాలు, భూతాలు అన్ని కల్పితమేనన్నారు. భూతవైద్యాలను నమ్మొద్దని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దేవేంద్రప్ప, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

దైవమార్గంలో నడవాలి

మద్దికెర, జనవరి 6: భారతదేశంలోని ప్రతి హిందువూ దైవ మార్గంలో నడవాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సావిత్రమ్మ అన్నారు. శనివారం స్థానిక మద్దమ్మకుంట గ్రామ సమీపాన వెలసిన సుబ్రహ్మణ్య స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు విజయప్రసాద్ యాదవ్ ప్రత్యేక పూజలు చేయించి స్వామివారి చిత్రపటంతో పాటు శాలువ బహూకరించారు. దేవాలయంలో శిలామండపానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పలువురు భక్తులు ఉన్నారు.

లక్ష మొక్కలను నాటుతాం: ఎస్టీయూ

పత్తికొండ టౌన్, జనవరి 6: ఎస్టీయూ ఆవిర్భవించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో వజ్రోత్సవ వేడుకల్లో లక్ష మొక్కలను నాటేందుకు శ్రీకారం చుట్టామని ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్.తిమ్మన్న తెలిపారు. శనివారం స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాలలో ఎస్టీయూ సంఘం ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయ అభ్యున్నతి కోసం విద్యారంగ పరీరక్షణ కోసం ఆవిర్భవించిన ఎస్టీయూ సంఘం 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వజ్రోత్సవ వేడుకలు కర్నూలు నగరంలో 12, 13 తేదీల్లో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోకారి, జనార్దన్, రాష్ట్ర అధనపు కార్యదర్శి నాగరాజు, సీనియర్ నాయకులు సత్యనారాయణ, నారాయణ సుంకన్న, బలరాం పాల్గొన్నారు.

ఘనంగా సీఆర్‌సీ చర్చి వజ్రోత్సవం

ఎమ్మిగనూరు, జనవరి 6: ఎమ్మిగనూరు పట్టణంలోని ఎస్ఎంటీ కాలనీలో వెలసిన సీఆర్‌సీ చర్చి వజ్రోత్సవాన్ని నిర్వాహకులు, ఏఐసీసీ రాష్ట్ర కార్యదర్శి మల్లెల ఆల్‌ఫ్రెడ్ రాజు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చి చర్చి స్థాపనకు సహకరించిన దివంగత గాలిగౌడ్, కిబుల్లా కుటుంబ సభ్యులైన మల్లికార్జున గౌడ్, కాంట్రాక్టర్ యూసుఫ్, మున్సిపల్ కౌన్సిలర్ ఇసాకులను ఘనంగా సన్మానించారు. అనంతరం చర్చి సంఘం ఫాధర్ రెవరెండ్ పీఏ స్వామి, రెవరెండ్ జాషువా జోసెఫ్‌లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు దేవప్రసాద్, సాల్మాన్, ఇస్రాయిల్‌లు పాల్గొన్నారు.

క్రీడలకు ప్రోత్సాహం

ఆలూరు, జనవరి 6: క్రీడలకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని ఎంపీడీవో అల్లాబకాష్ అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆడుదాం ఆంధ్రలో విన్నర్స్‌గా నిలిచిన క్రీడాకారులకు టీషర్టులు అందజేశారు. కార్యక్రమంలో పీడీలు కవిరాజు, చిన్నబాబు, చెన్న బసవ, సరోజ, ప్రతాప్, శివ పాల్గొన్నారు.

ఇంటింటికీ అయోధ్య అక్షింతలు



జొన్నగిరిలో వేణుగోపాల స్వామికి పూజలు చేస్తున్న భక్తులు

తుగ్గలి, జనవరి 6: ప్రతి ఇంటికి అయోధ్య రామయ్య అక్షింతలను అందిస్తామని సొసైటీ సీఈవో గిడ్డయ్య అన్నారు. శనివారం మండలంలోని జొన్నగిరిలో వేణుగోపాల స్వామి ఆలయం, శివాలయంతో పాటు అన్ని ఆలయాల్లో అయోధ్య రామయ్య అక్షింతలతో పూజలు వేద పండితులు పూజలు నిర్వహించారు. గ్రామ పెద్దలు, ఆలయ ధర్మకర్తలు అర్చకులు పాల్గొన్నారు.

జీతాలు పెంచేంత వరకు దీక్ష విరమించబోం

ఆదోని, జనవరి 6: అంగన్‌వాడీ కార్యకర్తలకు జీతాలు పెంచేంతవరకు దీక్ష విరమించబోమని సీఐటీయూ నాయకులు పద్మమ్మ, ధనలక్ష్మీ, సోమక్క, కరుణ, రేణుక, ఏఐటీయూసీ నాయకులు జానకీ, విజయ, ఈరమ్మ స్పష్టం చేశారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం దగ్గర అంగన్‌వాడీ కార్యకర్తల సమ్మె శనివారం 26వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయ కుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్నికల ముందు జగన్ అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు తిప్పన్న, వీరేష్, రామాంజనేయులు, అంగన్‌వాడీ సిబ్బంది సరోజ, గీత, మీనాకుమారి, సోమేశ్వరి, శారద, హెల్పర్లు పాల్గొన్నారు.





ఆదోనిలో మాట్లాడుతున్న సీపీఎం నాయకుడు, చర్చిలో ప్రార్థనలు చేస్తున్న అంగన్‌వాడీలు

ఆస్పరి: అంగన్‌వాలపై ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడడం సరికాదని సీఐటీయూ జిల్లా సీనియర్ నాయకుడు బీ రామాంజనేయులు అన్నారు. శనివారం ఆస్పరి ప్రాజెక్టులో అంగన్‌వాడీ శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని, కనీస వేతనం రూ.26,000 సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూటీనీ అమలు చేయాలని, సమాన పనికి-సమాన వేతనం ఇవ్వాలని అంగన్‌వాడీలు రోడ్లెక్కి నిరసన చేస్తే ముఖ్యమంత్రి కనీసం వారి సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు విమర్శించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యర్శి హనుమంతు, సీపీఐ మండల కార్యదర్శి విరుపాక్షి, నాయకులు మల్లేష్, రంగస్వామి, రామాంజిని, ఉరుకుందప్ప పాల్గొన్నారు.

మంత్రాలయం: ఎంపీడీవో కార్యాలయంలో మండల మీట్ జరుగుతుండగానే అంగన్‌వాడీలు ఐసీడీఎస్ కార్యాలయం నుంచి ర్యాలీగా వచ్చి ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడించారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలకు ఎస్మా చట్టాన్ని ఉపయోగించడం మూర్ఖత్వమని అన్నారు. అనంతరం ఎంపీపీ గిరిజమ్మకు ఎంపీడీవో మణిమంజరికి వినతి పత్రం అందజేశారు. సీఐటీయూ, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

పెద్దకడుబూరు: అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించేలా మంచి బుద్ధిని సీఎం జగన్‌కు ప్రసాదించాలని కోరుతూ పెద్దకడుబూరులో శనివారం అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు గుడి, మసీదు, చర్చిలో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు చేశారు. అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

వెల్దుర్తి: న్యాయమైన హక్కుల సాధన కోసం నిరసనలు నిర్వహిస్తుంటే వైసీపీ ప్రభుత్వం ఉద్యమాన్ని నీరుగార్చేందుకు ఎస్మా చట్టం ప్రయోగించడం దారుణమని ఎనిన నిర్బంధాలు ప్రయోగించినా ఉద్యమాన్ని ఆపేది లేదని అంగన్‌వాడీ నాయకులు అన్నారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో వెల్దుర్తి, క్రిష్ణగిరి మండలాల అంగన్‌వాడీలు చేపడుతున్న నిరసనలు 26వ రోజుకు చేరుకున్నాయి. పట్టణంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవిని అంగన్‌వాడీలు కలిసి సమస్యలు పరిష్కరించాలంటూ వినతి పత్రం సమర్పించారు.

పూర్వ విద్యార్థి ఔదార్యం

రెండున్నర లక్షలతో తాగునీటి ట్యాంకు



జడ్పీ ఉన్నత పాఠశాలలో తాగునీటి ట్యాంక్‌ను ప్రారంభిస్తున్న డీఈవో

హొళగుంద, జనవరి 6: హొళగుంద జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి 1989-90 బ్యాచ్‌లో చదువుకున్న వ్యాపారవేత్త, సంఘ సంస్కర్త మిక్కిలినేని వెంకట శివప్రసాద్ తన తండ్రి రవీంద్ర బాబు జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థుల కోసం రూ.రెండున్నర లక్షలతో తాగునీటి ట్యాంక్ నిర్మించాడు. జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎమ్ నజీర్ అహమ్మద్ ఆధ్వర్యంలో తాగునీటి ట్యాంక్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్నూలు డీఈవో డాక్టర్ బీ రంగారెడ్డి, ఆదోని డిప్యూటీ డీఈవో రమణారెడ్డి, ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు యాదవ్, ప్రధాన కార్యదర్శి నారాయణ, హొళగుంద మం డల ఎంఈవో లు 1-2 జగన్నాథం, సత్యనారాయణ తదితరులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023-24 విద్యా సంవ త్సరం 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు నగదు బహుమతి ఇవ్వనున్నట్లు ప్రకటించారు.

ఎంఈవోను సస్పెండ్ చేసే దాకా పోరాటం

డీఈవో దిష్టిబొమ్మను దహనం చేసిన విద్యార్థి నాయకులు



డీఈవో దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఆర్‌పీఎస్ఎఫ్, ఆర్‌యుఎస్ఎఫ్ నాయకులు

మంత్రాలయం, జనవరి 6: మంత్రాలయం ఎంఈవోగా ఉంటూ కోసిగి ఇన్‌చార్జిగా పని చేస్తున్న మైనుద్దీన్‌ను సస్పెండ్ చేసే దాకా పోరాడతామని ఆర్‌పీఎస్ఎఫ్, ఆర్‌యూఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహీద్ ఆఫ్రిదీ, జిల్లా అధ్యక్షు రఘునాథ్ హెచ్చరించారు. శనివారం ఎంఆర్‌సీ భవన్ ముందు డీఈవో రంగారెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అవినీతికి పాల్పడిన ఎంఈవోకు డీఈవో వత్తాసు పలకడం సిగ్గు చేటని అన్నారు. డీఈవోను, ఎంఈవోపై చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు హరికృష్ణ, రంజిత్, రఫీ, ఉపేంద్ర, నరసింహులు పాల్గొన్నారు.